# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**మంగళవారము, ఫిబ్రవరి 23, 2010**

**13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- I నంబరు --6**

**శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 4**

**TUESDAY, THE 23rd FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL—I No. - 6

**4- Phalgun**, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 6వరోజు)**

మంగళవారము, ఫిబ్రవరి **23, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

**2.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

**3.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**4.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

**5.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

**6.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

**7.** జీరో అవర్

**8.** ప్రత్యేక ప్రస్తావనలు

**9.** **2010-2011** సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

**10.** గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

**11.** గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం


**&&&&&&&&&**

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Notices of Adjournment Motion have been received today.

1. Adjournment Motion given notice of by Dr.Nagam Janardhan Reddy Garu and others regarding the suicide of Sri Yadaiah at Osmania University and alleged lathi charge on students and advocates agitating for separate Telangana is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Kanna Babu Garu and others regarding the loss of employment of outsourcing and contract employees from 31st March due to the orders of the Finance Department is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the alleged allegations against the MLA is disallowed.
4. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to adopt a Resolution in the House appealing to the students and people not to resort to suicides in view of the suicides of hundreds of students including Sri Yadaiah for a separate Telangana is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding agitation among the ryots due to shortage of urea is disallowed.

We are still in the Governor's Address. There are ample opportunities for all of you.

(ప్రతిపక్ష సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడి వాయిదా తీర్మానాలను అనుమతించాలని కోరసాగారు)

("తెలంగాణా సాధనకై సిరిపురం యాదయ్య ఆత్మ త్యాగం"
"విద్యార్థులపై రబ్బరు బుల్లెట్ల ప్రయోగం "
"తెలంగాణా న్యాయవాదులపై ఢిల్లీ పోలీసుల లాఠీఛార్జీ"
"ఉద్యమకారులపై భాష్పవాయు ప్రయోగం" అని రాసివున్న
ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: I request all of you to go through the Rules of Adjournment Motion and then give Adjournment Motions. రూల్సు మీరు చదువుకొని వాయిదా తీర్మానాలను ఇవ్వండి. Let us go on to the question hour. We had a long weekend. హాలిడేస్ ఉన్నాయి. ఇప్పటికే మనం చర్చలో వెనుకబడ్డాం. ఈరోజు గవర్నర్ అడ్రస్ పూర్తి చేసుకోవాలి. దాని తరువాత బడ్జెట్ ప్రసంగంపై చర్చ మొదలు పెట్టాలి. మీరు చర్చ చేయడానికి యాంపుల్ స్కోప్ ఉన్నది.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి (నాగర్‌కర్నూలు): సార్ అప్పీల్ అన్నా చేయండి. విద్యార్థులు చనిపోతున్నారు.

మిస్టర్ స్పీకర్ : గవర్నర్ అడ్రస్ మీద రిప్లై ఉన్నది. ఇంకా కొందరు మాట్లాడాలి. తరువాత బడ్జెట్ మీద చర్చకు మొదటగా తెలుగుదేశం పార్టీకే అవకాశం ఉంటుంది. Whatever you want to talk on Budget and other things, you can talk.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Question No.1428, Minister for Municipal Administration and Urban Development.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Please take your seats. We cannot have discussion on other things. Lathi charge was done in some other State. ఈ అసెంబ్లీ దేని కొరకు ఉన్నది? అసలు మనం రూల్సే చదువుకోకుండా వాయిదా తీర్మానాలు ఇచ్చుకుంటే ఎట్లాగ? It is not correct. మనం విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నాము.

SRI RAVULA CHANDRASEKHAR REDDY(;WANAPARTHY): This Assembly cannot be a silent spectator Sir.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : టి.ప్రకాశ్‌గౌడ్ గారూ మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (బన్స్‌వాడ): సార్, నిన్న ఇద్దరు విద్యార్థులు చనిపోయారు.

మిస్టర్ స్పీకర్ : పి.మహేందర్‌రెడ్డి గారూ...... ఎం.కిషన్‌రెడ్డి గారూ.... హనుమంతరావు గారూ...... మీరెవరూ మాట్లాడక పోతే I am going on to second question.

(అంతరాయం కొనసాగింపు)

Please take your seats. M.Kishan Reddy Garu, you will lose your opportunity. I am going on to the second question. మహేందర్‌రెడ్డి గారూ మాట్లాడండి.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, రోజూ విద్యార్థులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే ఎలా సార్?

MR.SPEAKER: Please take your seats. It is not correct.

(INTERRUPTIONS FROM MEMBERS OF TDP CONTINUED)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 9.08 a.m.)

ఉ.9.20

(విరామానంతరం సభ మరలఉ. 09.29 నిమిషాలకు ప్రారంభమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

(సభ పునః ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు " తెలంగాణా న్యాయవాదులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జీ, ఉద్యమకారులపై భాష్ప వాయు ప్రయోగం, విద్యార్థులపై రబ్బర్ బుల్లెట్ల ప్రయోగం "అనే నినాదాలు వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ స్థానాల వద్ద నుంచి ముందుకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. నాగం జనార్థనరెడ్డి : సార్.. ముఖ్యమంత్రి గారూ..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): దయచేసి ఆలోచన చేయండి. ఒక్క ప్రకటన చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ : టీ బ్రేక్‌లో నా దగ్గరకు రండి. We will think of something.

డా. నాగం జనార్థనరెడ్డి : సార్.. సార్..

మిస్టర్ స్పీకర్ : టీ బ్రేక్‌లో come to my Chambers, we will think of something how it has to be done.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER: Question No. 1428. Prakash Goud garu..

డా. నాగం జనార్థనరెడ్డి : సార్, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఇది కరెక్టు కాదు సార్.

మిస్టర్ స్పీకర్ : మహేందర్‌రెడ్డి గారూ..

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి : సార్.. ఒకబ్బాయి, ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకున్నారు సార్.. (తమ చేతిలోని ఒక పత్రికను సభలో చూపించారు)

డా. నాగం జనార్థన రెడ్డి : సార్, ముఖ్యమంత్రి గారిని ఒక ప్రకటన చేయమనండి.

ఉ.9.30

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ః సార్.. సరిత అనే ఇంటర్మీడియట్ చదువుతున్న అమ్మాయి ఉరేసుకొని చనిపోయింది సార్.. (తెలంగాణ కోసం ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య అనే న్యూస్ పేపర్ ప్రతిని గౌరవ సభాపతిగారికి చూపించసాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః సార్.. ముఖ్యమంత్రిగారిని ఒక ప్రకటన చేయమనండి సార్.. సార్...

డా. నాగం జనార్ధన్‌రెడ్డి ః సార్... సార్... ప్లీజ్ సార్...

(ఈ దశలో వెనుక స్థానాలలో ఉన్న కొందరు తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాలను విడిచి వెల్‌లోకి రావడానికి ప్రయత్నించసాగారు)

MR.SPEAKER: House is adjourned for Half an hour.

**(Then the House adjourned for Half-an-hour at 9.32 a.m.)**

ఉ.10.10

(విరామానంతరం సభ తిరిగి ఉ.10.10 కి సమావేశమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా. నాగం జనార్ధన్ రెడ్డి(మైకు లేకుండా) అధ్యక్షా, నమస్కారం. ఇది చాలా ఘోరమైనది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:- Question No.51(1428) Minister for Municipal Administration, please repeat the answer.

## హైదరాబాదు మహానగరంలో నీటి సరఫరా

ప్రశ్న నెం . 51(1428)

సర్వశ్రీ టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), పి. మహేందర్ రెడ్డి(తాండూర్), మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), ఎం . హన్మంతరావు(మెదక్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రేటర్ హైదరాబాదులో నీటి సరఫరా చేయడం కోసం ప్రయోగాత్మక ప్రాతిపదికపై ప్రయివేటు సంస్థలను జలమండలి అనుమతించడమవుతుందా?

ఆ) అయితే, సదరు విధానాన్ని ఏ ప్రాంతాల్లో ప్రవేశపెట్టడమవుతుంది? దానిని ఎప్పటిలోగా ఆరంభించడమవుతుంది?

ఇ) ఆ వివరాలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రాంనారాయణ్‌రెడ్డి ):**

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి(కొనసాగింపు)

(టి.డి.పి సభ్యులలో ఒకరు "ఉద్యమకారులపై భాష్పవాయువు ప్రయోగం "అనే ప్లకార్డును సభాపతి గారి వైపు చూయిస్తుండగా మిగతా సభ్యులు కూడా లేచి విద్యార్థులు, ఇతరులు కూడా తెలంగాణా కోసం ఆత్మహత్యలు చేసుకోవద్దని అప్పీల్ చేయమని అడుగుతూ నిలబడ్డారు )

మిస్టర్ స్పీకర్ః అప్రాప్రియేట్ టైమ్‌లో అప్పీల్ చేస్తారు కూర్చోండి. Please take your seats.

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER:- Please take your seats. Next Prakash Goud Garu. (ప్రకాశ్ గౌడ్ గారు సప్లిమెంటరీ ప్రశ్న వేయని కారణంగా పి. మహేందర్ రెడ్డి గారి పేరును కూడా పిలవడం జరిగింది ) I am going on to the second question.

(టి.డి.పి సభ్యులు ఒక అప్పీల్ చేయండి సార్ అని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ ః అప్రాప్రియేట్ టైమ్‌లో చేస్తారు, మీరు కూర్చోండి. Please take your seats.

(టి.డి.పి సభ్యులు ఒక అప్పీల్ చేయండి సార్ అని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ ః మీరు చెప్పినట్లు హౌస్ నడవదు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారమే హౌస్ నడుస్తుంది. You cannot go on dictating terms to the Chair. Please take your seats. I will not allow this House to run like this.

(టి.డి.పి సభ్యులు ఒక అప్పీల్ చేయండి సార్ అని కోరసాగారు )

MR.SPEAKER: Please take your seats. I will not allow the House to be taken for ransom. It is the public money and it cannot be done like this. అప్రాప్రియేట్ టైమ్‌లో అప్పీల్ చేస్తారు. Please take your seats.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్)ః (మైకు లేకుండా ) అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో చనిపోతున్న ప్రజల ప్రాణాలు రాష్ట్ర ప్రజలవి కావా అని అడుగుతున్నాను. ఈ విషయం మీద రాష్ట్ర ప్రభుత్వం స్పందించవలసినవ బాధ్యత లేదా?

డా.నాగం జనార్ధన్ రెడ్డిః(మైకు లేకుండా ) తెలంగాణా శాసన సభ్యులారా మీరు కూడా ఒకసారి ఆలోచించండి.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER:- At appropriate time it will be done. మీరు చెప్పిందంతా నేను వినను. Today it will be done at appropriate time. please take your seats. ప్రొసీజర్ ప్రకారం మనం హౌస్ నడుపుకోవాలి కాని మీ ఇష్టం వచ్చినట్లు నడుపుకోవాలంటే జరుగదు.

(టి.డి.పి సభ్యులు ఒక అప్పీల్ చేయాలి, ఒక అప్పీల్ కూడా చేయలేని పరిస్థితి ఉన్నదా అని అనసాగారు )

డా. నాగం జనార్ధన్ రెడ్డి: (మైకు లేకుండా ) అధ్యక్షా, ఇది చాలా అన్యాయం . మీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. తెలంగాణాలో ఇంత మంది ప్రజలు చనిపోతుంటే మీరు స్పందించకపోతే ఎలా?

MR.SPEAKER: It is not proper. You are wasting the valuable time of the House. Today, it will be done at appropriate time. Please take your seats.

(టి.డి.పి సభ్యులు ఒక అప్పీల్ చేయండి సార్ అని కోరసాగారు )

MR.SPEAKER: We have lost one hour twenty minutes today.

Question No. Question No.1564 Minister for Tribal Welfare.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

## మైదాన ప్రాంతాలలో ఐ.టి.డి.ఎల ఏర్పాటు

ప్రశ్న నెం. 52(1564)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) –గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ ) మైదాన ప్రాంతాలలోని గిరిజనుల అభివృద్ధి కోసం అనేక ఐ.టి.డి.ఏలను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా, అయితే, ఆ వివరాలేమిటి;

ఆ ) లేనట్లయితే, కనీసం ఇప్పుడైనా వాటిని పరిశీలించడమవుతుందా ;

ఇ ) కొండ ప్రాంతాలలోని ఐ.టి.డి.ఏల మాదిరిగా వీటికి కూడా ఐ.ఎ.ఎస్ అధికారులు నేతృత్వం వహించేటట్లు చూడడానికి ఏదేని చర్యను తీసుకోవడమవుతుందా ;

ఈ) సదరు ప్రయోజనం కోసం అవసరమయిన నిధులను కేటాయించడమవుతుందా ?

**గిరిజన సంక్షేమ, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. బాలరాజు ):**

అ ) అవునండీ. శ్రీశైలంలో చెంచులవారి కోసం ఐటిడిఎ, నెల్లూరులో యానాదుల కోసం ఐటిడిఎ, హైదరాబాదులోని మైదనాల ప్రాంతాలలో గల షెడ్యూలు తెగల అభివృద్ధి కోసం ఐటిడిఎలను ఏర్పాటు చేయడమయింది.

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(టి.డి.పి సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు )

(గౌరవ మంత్రి గారు మిగతా సమాధానం పూర్తి చేయకముందే)

MR.SPEAKER:- House is adjourned for one hour.

(Then at 10.18 A.M the House was adjourned for one hour.)

ఉ. 11.30

(విరామానంతరం తిరిగి సభ ఉ.11.37 ని.లకు ప్రారంభమైనది).

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు).

* * *

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

MR.SPEAKER: Q.No.55(1378) is postponed. All the questions are deemed to have been answered (అనుబంధము –1ఇ). Now, General Discussion on Budget. Initiation by Sri R. Chandrasekhar Reddy. We will go on to other subjects later.

(Interruptions)

Now, we will go on to Zero-Hour. We will do that. ఈ రోజు చాలా అంశాలు చర్చించుకోవాల్సి వుంది. ఇష్యూ మీద డిస్కషన్ వద్దు. ఇప్పటికే నేను నాలుగు పర్యాయాలు అప్పీలు చెప్పాను. దయచేసి కూర్చొండి. జీరో అవర్ మొదలుపెడదాం.

(Interruptions)

The Government will make an appeal regarding this today. Now, Zero-Hour.

## జీరో అవర్

మిస్టర్ స్పీకర్: శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు,

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, కృష్ణా జిల్లాలో నాగార్జునసాగర్ మూడవ జోన్ క్రింద 2,14,000 ఎకరాల్లో నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు మరియు గన్నవరం తదితర ప్రాంతాల్లో ఆరుతడి పంటలన్నీ కూడా నీరు అందక ఎండిపోతున్నాయి. కృష్ణా జిల్లా అడ్వయిజరీ బోర్డు మీటింగ్‌లో చాలా స్పష్టంగా ఒక పంటకు నీళ్లు అందిస్తామని చెప్పి, జిల్లాలో ఆరుతడి పంటలను రైతులతో వేయించారు. ప్రతిరోజు నాగార్జునసాగర్ డ్యామ్ నుండి జిల్లా ఆయకట్టుకు 10,500 క్యూసెక్కుల నీళ్లు వస్తు

వుంటే, కాలువ లెవెల్స్‌ను  బిల్డప్ చేయకుండా, ఆరుతడి పంటలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితుల్లో జిల్లా యంత్రాంగం వుంది. జిల్లాలో పంటలన్నీ ఎండిపోతున్నాయి. దానికారణాన ఏ ఒక్క బ్యాంకు రైతులకు పంట ఋణాన్ని ఇవ్వడం లేదు.  తదనుగుణంగా రైతులు బయటి వ్యక్తుల నుండి నూటికి మూడు, ఐదు రూపాయల చొప్పున వడ్డీకి డబ్బులు పెద్దయెత్తున తెచ్చుకుని, ఆరుతడి పంటలు వేస్తే, అధికార యంత్రాంగం కనీసం ఒక తడికి కూడా నీరు ఇవ్వకుండా చోద్యం చూస్తుంది. నీటిపారుదల శాఖ మంత్రిగారు జిల్లా ఎమ్మెల్యేలతో రివ్యూ చేయడం గానీ, జిల్లా అధికార యంత్రాంగానికి తగు చర్యల నిమిత్తం ఆదేశాలు ఇవ్వడం గానీ చేయలేదు. దాని కారణాన జిల్లా అధికార యంత్రాంగం పంటకు నీరు ఇవ్వలేని పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. ఇస్తున్న 10,500 క్యూసెక్కుల నీటిలో  7,000 క్యూసెక్కుల నీరు నల్లగొండ జిల్లాకు, 3,000 క్యూసెక్కుల నీరు ఖమ్మం జిల్లాకు వెళ్లుతున్నది. కృష్ణా జిల్లాలో 117వ కిలోమీటర్ దగ్గర 2,950 క్యూసెక్కుల నీటికిగాను కనీసం ఐదు వందల క్యూసెక్కుల నీరు కూడా ఇవ్వడం లేదు. ఆ విషయాన్ని కనీసం మంత్రిగారు కూడా పట్టించుకోవడం లేదు. ఇరిగేషన్ అధికారులు కూడా ఏమి పట్టించుకోవడం లేదు. దానివలన రైతులు   వేసుకున్న ఆరుతడి పంటలన్నీ ఎండిపోతున్నాయి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ ద్వారా వారికి సమాచారం పంపించే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ.11.40

(ప్రతి సభ్యులు జీరో అవర్‌కు సంబందించిన సమాధానలు రావడం లేదని అన్నారు)

మిస్టర్ స్పీకర్: జీరో అవర్లో సభ్యులు ప్రస్తావించిన అంశాలను సమాధాన నిమిత్తం సంబంధిత మంత్రులకు పంపించడం జరగుతున్నది. చాలా వాటికి సమాధానాలు రావడం జరిగింది. I am also monitoring it.

శ్రీ పి.శ్రీనివాస్‌రెడ్డి: అధ్యక్షా,  నిన్న సాయంత్రం మెదక్ జిల్లా, నిజామాబాద్ జిల్లా  బన్సువాడ ప్రాంతాలలో విపరీతమైనటువంటి గాలివల్ల కోతకు వచ్చినటువంటి పంట సన్‌ఫ్లవర్, మొక్కజొన్న, నీళ్ల పాలుఅయినాయి . వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయారు. చాలా పెద్ద ఎత్తున గాలి వీచడంవల్ల  పంట నష్టంతోబాటు  పెద్ద పెద్ద చెట్లు కూడా పడిపోయినాయి. విద్యుత్ స్థంబాలు పడిపోయినాయి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించివలసందిగా ప్రభుత్వానికి సూచించవలసిందిగా మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు  చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. గవర్నమెంటు తగిన చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పి.పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అత్యంత ప్రాధాన్యత ప్రాముఖ్యత కల్గినటువంటి చారిత్రాత్మకమైన కొండవీటి కోట పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఇటీవల దేవాదాయ శాఖ మంత్రిగారి ఆధ్వర్యంలో సమీక్ష చేయడం జరిగింది.   ఆ సమీక్షలో పంచాయితీరాజ్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, ఎండోమెంట్సు, పర్యాటక, ఆర్కియాలజి డిపార్టుమెంట్సు పాల్గొన్నాయి.  ఏ ఏ శాఖ నుంచి ఎన్ని నిధులు కేటాయించారు. ఆ పనులు ఎప్పటినుంచి ప్రారంభిస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వారికి సంబంధిత శాఖ ద్వారా సమాచారాన్ని పంపించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎం .శ్రీధర కృష్ణారెడ్డి(నెల్లూరు సిటీ): అధ్యక్షా, నెల్లూరు కార్పోరేషన్‌లో 5 లక్షల మంది జనాభా వున్నారు. నెల్లూరు రూరల్ మండలంలో లక్ష మంది జనాభా వున్నారు. 6 లక్షల మంది జనాభాకు ఒక్కరే ఎంఆర్ఓ వున్నారు. ఆ ఎంఆర్ఓకి ప్రోటోకాల్‌తోపాటు, నెల్లూరు కార్పోరేషన్‌లో ఎంతోమంది విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం, ఇన్‌కం సర్టిఫికెట్, ఇవి అన్నీ ఇవ్వవలసిన అవసరం వుంది. వారికి చాలా హెవీగా పని వున్నది. రేషన్ కార్డులు, కులధృవీకరణ పత్రాల విషయాలలో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. మా రెండు నియోజకవర్గాలకు ఒకే ఎంఆర్ఓ అయ్యారు. దానిని సపరేట్‌గా ఏర్పాటు చేయడం లేకపోతే నియోజకవర్గం వారిగా ఎంఆర్ఓ ఏర్పాటు అనేది ప్రభుత్వం పరిశీలించి వేరే ఎంఆర్ఓను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వ పరిశీలన వుంది, తగిన సందర్భంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER: Akbaruddin Owaisi garu.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Sir, through you, I would like to request the Minister for Education to kindly fill up the vacancies pertaining to Urdu Medium posts in connection with DSC-2008. Sir, there is no availability of SC, ST, BC and Women candidates for Urdu Medium posts. That is the reason why, previously, four times GOs were issued, including, GO MS Nos. 154 and 178 in the year 2000, for these categories for Urdu Medium. because SC, ST, BC and Women candidates are not well versed with Urdu Language. Sir, these Urdu posts are lying vacant for a long time. Therefore, through you, I would like to request the Minister for Education to kindly issue the required orders, similar to the ones issued previously, to fill up the vacancies in Urdu Medium Schools. Thank you Sir.

جناب دانم ناگیندر: ہمارے ہردل عزیز ایم۔ایل۔اے۔، جناب اکبرالدین اویسی صاحب نے ایوان میں جو بات رکھی ہے، متعلقہ منسٹر کے علم میں اس بات کو لایا جائے گا، اور اس پر جلد سے جلد ایکشن لیا جائے گا۔

శ్రీ గుండ మల్లేష్ (బెల్లంకొండ): అధ్యక్షా, మన రాష్ట్రంలో గతంలో ఏనాడు లేనివిధంగా ప్రత్యే క తెలంగాణా రాష్ట్ర సాధన కోసం రోజు ఒకరిద్దరు విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సమస్యపైన ప్రభుత్వం స్పందించి శ్రీ కృష్ణ కమిటి కూడా వేసినారు. మరణించిన వాళ్ల కుటుంబాలకు సంధించిన వాళ్ల ఒత్తిడి వల్ల మన శాసన సభ్యుల మీద కూడా దాని ప్రభావం పడుతుంది. నేను తమరి ద్వారా ప్రభుత్వానికి

మనవిచేసేది ఈ సమస్యపైన ఆత్మహత్యలు జరగకుండా చూడడానికి తెలంగాణా సమస్య పరిష్కారానికి సంబంధించిన అంశంపైన ప్రభుత్వం తగు విధమైనటువంటి ప్రకటన చేయవలసిన అవసరం వుంది. అవసర మైతే తెలంగాణా బిల్లు పెట్టడానికి కూడా ఈ ప్రభుత్వం వెనక్కురావలసిన అవసరంలేదు.

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి: అధ్యక్షా, సభ్యుడు చెప్పిన విషయాన్ని ప్రభుత్వం నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, మా మిర్యాలగుడ పట్టణంలో 33 కెవి లైన్ మొత్తం ఇళ్ల మీద నుంచి పోవడంవల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం 10,15 మంది చనిపోతున్నారు. ప్రజలు చాలా ఆంధోళనలో వున్నారు. అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు మేము ఏమి చేయలేమని చెబుతున్నారు. వారు కాపురాలు చేసేటటువంటి పరిస్థితి కూడా లేదు. దీనికి ప్రత్యేకమైన ప్యాకేజి ఏర్దన్నా ఏర్పాటు చేసి ఇళ్ల మీద నుంచి పోయే కరెంటు లైన్ ప్రక్కకు మార్చవలసిన అవసరం వుంది. ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. ట్రాన్సుకో నుంచి అయినా చేయించండి లేకపోతే ప్రభుత్వం దానికి అవసర మైన నిధులు కేటాయించి లైన్ మార్చినట్లయితే వాళ్లు అందరు కాస్త ప్రశాంతంగా కాపురం చేయడానికి అవ కాశం వుంది. ప్రభుత్వం శ్రద్ధతో ఆలోచించి దానికి తగిన చర్యలు తీసుకొని లైన్ మార్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ ద్వారా వారికి సమాచారాన్ని కూడా పంపించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): అధ్యక్షా,రాష్ట్రంలో పోలీసు విభాగంలో పనిచేస్తున్నటువంటి హోం గార్డ్సు రోజుకు 130 రూపాయలు చొప్పున నెలకు 3,900 రూపాయలు వేతనానికి పనిచేస్తున్నారు. 30 రోజులు విధు లకు హాజరు కావలసిందే, సెలవులు వుండవు. ఒక రోజు అబ్సెంటు అయితే జీతంలో కోత పనిష్మెంటు ఇస్తారు. పండగలకు, ఉద్యమాలు వచ్చినప్పుడు వాళ్లు రోజుల తరబడి డ్యూటీ చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఈ రోజు పెరిగిన నిత్యావసర వస్తువులు ఇతర ఖర్చు కారణంగా వాళ్లు జీతాలు సరిపోక కుటుంబాలు ఇబ్బందు లకు గురౌతున్నారు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే గతంలో రంగాచారి కమిటి ఇచ్చిన నివేదిక ప్రకారం నెలకు 6 వేల రూపాయలు జీతం ఇవ్వాలని చెప్పారు, ప్రభుత్వం ఇచ్చిన మినిమమ్ వేజస్ యాక్టు వున్నది, ప్రభుత్వమే మినిమమ్ వేజస్ యాక్ట్‌ని ఉల్లంఘించి హోం గార్డ్సు చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారు, హోం గార్డ్సు సంక్షేమం దృష్ట్యా రోజుకు130 రూపాయలు నుంచి 300 రూపాయలకు పెంచి వాళ్లను ఆదుకోవల సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత(హోంశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

డా.జయప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, 2009, జనవరిలో పార్లమెంటు ఒక కీలకమైన చట్టం చేసింది. అది గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేయడం కోసం . దేశంలో తొలిసారిగా న్యాయాన్ని

గ్రామసీమల్లో న్యాయ వ్యవస్థలో అంతర్భాగంగా వేగంగా తక్కువ ఖర్చుతో ప్రజల భాషల్లో (తెలుగు, తమిళం, మరాఠి) అందించడం కోసం చట్టాన్ని ఏర్పాటు చేశారు.

ఉ.11.50

అధ్యక్షా, దానికి మూడేళ్లపాటు భారత ప్రభుత్వమే నిధులు భరిస్తుంది. ప్రత్యేకంగా ఆ చట్టంలో చేసిన ఏర్పాటు ఏమిటంటే ఇంటర్మీడియట్ పంచాయితీ అంటే మండలానికి ఒకటి వచ్చేటటువంటి ఏర్పాటు జరిగింది. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువ మండలాలు వున్నాయి కాబట్టి ప్రతి మండలానికి ఒకటి ఏర్పాటు చేయవచ్చు. ఖర్చు అంతా భారత ప్రభుత్వమే భరిస్తుంది. యువతకు దీని వల్ల ఉద్యోగాలు వస్తాయి. వేలాదిమంది అడ్వకేట్లకు దీని వల్ల ఉపాధి కలుగుతుంది. ఈ మండల కేంద్రాలలో న్యాయం త్వరగా అందుతుంది. న్యాయం త్వరగా అందకపోతే నేరస్థులు పెరుగుతున్నారు, అన్యాయం పెరిగిపోతుంది. మనకు పైసా ఖర్చు కాకుండా 1,097 న్యాయాలయాలు ఏర్పాటు చేసే అవకాశం వుంటే పూర్తిగా న్యాయవ్యవస్థ అంతర్భాగంగా దానికి ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. దయచేసి ఈ న్యాయాలయాల ఏర్పాటు చేయడానికి సంకల్పించండి, హైకోర్టుతో సంప్రదించి న్యాయా స్థానాలు ఏర్పాటు చేయడానికి సంకల్పించండని నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు(న్యాయశాఖమంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన అంశం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో వుంది. సాధ్యమైనంత త్వరలోనే దాని మీద తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి(కందుకూరు): అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు సంబంధించినది. ప్రకాశం జిల్లాలో రాయవరం, మార్కాపురం దగ్గర ఏర్పాటు చేస్తున్న ఆర్ఓబి బ్రిడ్జ్ సుమారు 16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టుతున్నారు. ఇప్పుడు దీనిలో 13 స్టాండ్‌లు బ్రిడ్జ్‌కు సంబంధించిన నిర్మాణములు కూడా పూర్తి చేసుకోవడం జరిగింది. దీనిని పర్యవేక్షిస్తున్న అధికారి గతంలో క్వాలిటీ కంట్రోల్‌లో పని చేస్తూ ఇప్పుడు ఈ బ్రిడ్జ్ నిర్మాణమునకు రెగ్యులర్ డిపార్టుమెంట్‌లోకి రావడం జరిగింది. వీరు 25 ఎంఎంఏ స్ట్రక్చర్ రాడ్స్‌ను ఉపయోగించవల్సి వుంటే ఒకొక్క స్టాండ్‌లో సుమారు ఒకటిన్నర టన్నులు ఒకొక్క స్టాండ్‌లో ఆ రాడ్స్‌ను ఉపయోగించకుండానే ఈ రోజు ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. పూర్తి చేయడమే కాకుండా ఆయనే సంబంధిత క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ గారిని తీసుకొని పోయి ఆ బ్రిడ్జ్ నిర్మాణం చూపించడం జరిగింది. చూసిన క్వాలిటీ కంట్రోల్ వారు ఆశ్చర్యంతో ఈ బ్రిడ్జ్‌పై రేపోమాపో ఒక వెహికిల్ ప్రయాణం చేసినా కూడా కూలిపోవడానికి సిద్ధంగా వుందని నివేదికలు ఈఎంసి వారికి పంపించడం జరిగింది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో 25 స్ట్రక్చర్ రాడ్స్‌ను వాడకపోవడంవల్ల 16 కోట్ల రూపాయల బ్రిడ్జ్ ఈ రోజో, రేపో ప్రారంభమైన మరుసటి రోజే ఆ బ్రిడ్జ్ కూలిపోయ్యే విధంగా వున్నా కూడా ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోకుండా మీనామేషాలు వేస్తున్నది? దీని మీద ప్రభుత్వం వెంటనే స్పందించి కోటాదిరూపాయల స్వాహాకు పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి(రోడ్లు, భవనాలు శాఖమంత్రి ): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరగా సంబందిత అధికారలను పిలిపించి నిజంగా ఏమైనా పొరపాట్లు జరిగి వుంటే తప్పనిసరిగా చర్య తీసుకుంటాం.

శ్రీ గొల్ల బాబూరావు(పాయకరావుపేట)ః అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా, పాయకరావు పేట నియోజక వర్గంలో సుమారు 25,000 మంది ఫిషర్‌మెన్‌లు వున్నారు. వారు రెగ్యులర్‌గా చేపల వేటకు వెళ్లి అనేక ఇబ్బందులు పడి సముద్రములో చనిపోతే, వారు చనిపోయి 5,6 సంవత్సరాలు అయిన కూడా నష్టపరిహారం రాని పరిస్థితి వుంది. మత్స్య శాఖాధికారులు ఇంతవరకు వారికి ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదు. కాబట్టి నేను ముఖ్యంగా ఫిషర్‌మెన్ కమిటీకి వారికి కావల్సినటువంటి ఎడ్యుకేషన్ సదుపాయం మరియు హాస్టల్ సదుపాయం ప్రత్యేకంగా సమకూర్చలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి(పశుసంవర్ధకశాఖమంత్రి)ః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ టి. విజయ్ కుమార్(విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, ఈ మధ్యనే రేషన్ కార్డుల వేరిఫికేషన్ జరిగింది. రేషన్ కార్డుల వేరిఫికేషన్‌కు ప్రభుత్వం నిన్నటి నుంచి ఒక వారము షెడ్యూల్ ప్రకటించింది. ఈ షెడ్యూల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రకటించడం వల్ల శనివారం నాటికల్లా నేను నియోజక వర్గానికి వెళ్లేసరికే షెడ్యూలు పూర్తి అయిపోయింది. ఇటువంటి గ్రామ సభ జరిగేటప్పుడు శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియపరిచినట్లైతే ఎక్కువ మంది ప్రజలకు తెలిసి ఈ సదుపాయం పొందేందుకు వారికి కూడా అవకాశం వుంటుంది. కనుక, ఈ టైమ్ ఇంకా కొంచెం పెంచినట్లైతే ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు జరుగుతుందనేది నా ఉద్దేశం.

శ్రీ జూపల్లి కృష్ణారావు(ఆహార, పౌరసరఫరాల శాఖమంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దాని పైన తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి(భూపాలపల్లి)ః అధ్యక్షా, ఈ సంవత్సరం వర్షాలు బాగా తక్కువ వుండడం వల్ల మా జిల్లాలో వున్న 50 మండలాలను కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించింది. కాని ఈ రోజు వ్యవసాయ శాఖ ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే మండలాల జాబితా చూస్తే కేవలం 39 మండలాలనే చేర్చడం జరిగింది. 11 మండలాలు ఆ జాబితాలు లేవు. కాబట్టి ఆ 11 మండలాలకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని మీ ద్వారా పెద్దలు ముఖ్యమంత్రి గారిని మరియు వ్యవసాయ శాఖ మంత్రి నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(వ్యవసాయశాఖమంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎ. అన్నపూర్ణ(ఆర్మూరు)ః అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖ మంత్రికి సంబంధించినది. ఆర్మూర్ నియోజక వర్గంలో నందిపేట మండలంలో 15, 16 వ తేదీలలో భారీ వర్షం వల్ల సుమారు 13 వేల ఎకరాలు ముంపునకు గురైనాయి. సుమారు 25 గ్రామాలలో భారీ వర్షం పడితే 20 గ్రామాలలో చాలా తీవ్రంగా పంట నష్టం జరిగింది. అన్నింటికంటే ఎక్కువగా పసుపు పంట నష్టం జరిగింది. ఉడకబెట్టిన తర్వాత ఎండపెట్టడం వల్ల పసుపు పంట పూర్తిగా నీటిలో తడిచిపోయింది. ప్రస్తుతం పసుపు పంట ధర 11 వేల రూపాయలు వుంది.

వర్షానికి తడిచిపోయిన పంటకు 5 వేల రూపాయలు కూడా రాని పరిస్థితి ఇప్పుడు వుంది. మిగతా పంటలు తీసుకుంటే సన్‌ఫ్లవర్, ఎర్ర జొన్న, తెల్ల జొన్న, ఖర్బూజా మరియు మామిడి తోటలకు 50 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగింది. ఈ వర్షం వల్ల సుమారు 33 కోట్ల రూపాయల పంట నష్టం జరిగింది. వ్యవసాయ శాఖాధికారులు పంట నష్టం నివేదికలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపించడం జరిగింది. నేను కోరేదేమిటంటే ఒక ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలకు ఆదేశించడం జరుగుతుంది. ఆ నార్మ్స్ ప్రకారం వారికి చెల్లించే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ. ఎస్. వెంకటవీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, మా జిల్లాలో యూరియా కొరత చాలా తీవ్రంగా వుంది. వ్యవసాయ శాఖా మంత్రి గారు తక్షణమే దీని మీద స్పందించి ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి(హుస్నాబాదు): అధ్యక్షా, గత కొద్ది మాసాల నుంచి తెలంగాణా ప్రాంతంలో తెలంగాణ సాధన కోసం ప్రజలందరూ కూడా పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది పిల్లల నుంచి పెద్దల వరకు ఈ ఉద్యమంలో పాల్గొని కొంత ఉద్రుతి వాతావరణం నెలకొన్న సందర్భంలో విద్యార్థులు మరియు యువకులందరూ కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యులు అయి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతున్నది. శాంతియుతంగా పోరాడాలని ఆ విధంగా ఎవరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని వివిధ పక్షాల పార్టీలు కాని, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారూ కూడా అప్పీలు చేసినప్పటికీ ఇంకా ఉద్యమాలు కొనసాగిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే వున్నాయి. వివిధ జిల్లాలలో ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం ఒకొక్క సందర్భంలో పేపర్లో 200 మంది, 300 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం తరపున ఈ ఆత్మహత్యల మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.00

డా. నాగం జనార్దనరెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని మాసాలుగా ఈ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. ప్రజలందరూ కూడా భావోద్వేగాలకు లోనయ్యారు. ముఖ్యంగా ఈ తెలంగాణా ప్రాంతంలో విద్యార్థులు, యువకులు అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక విధంగా ఆత్మబలిదానాలకు పాల్పడుతున్నారు.

వారి యొక్క విలువైన ప్రాణాలను రోజూ పోగొట్టుకుంటున్నారు. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది. మనందరి మీదా బాధ్యత ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ఆత్మహత్యలను, ఉద్రిక్తతలను నివారించడానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. నిన్న కూడా ఢిల్లీలో అడ్వకేట్సు మీద జరిగిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. అక్కడ పోలీసులు చేసిన లాఠీ ఛార్జి గాని, కేన్ ఛార్జి గాని ..

MR. SPEAKER: Each Special Mention covers only one specific issue. వేరే ఇష్యూస్‌ని మనం తీసుకోలేం.

డా. నాగం జనార్దన రెడ్డి : మేము విజ్ఞప్తి చేస్తున్నాం సార్. పోలీసులు సంయమనం పాటించి విద్యార్థులు ఉద్యమాలను శాంతియుతంగా చేసుకునేలా చర్యలు చేపట్టాలని, వారిని మరింత ఉద్రిక్తపరిచేలా కాకుండా పోలీసులు సరైన చర్యలు చేపట్టేలా ఆదేశాలను ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాం సార్. మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పోరాడి సాధించుకుందాం గాని, ఆత్మబలిదానాలకు, ఆత్మహత్యలకు పాల్పడకూడదని మీ ద్వారా విద్యార్థులకు, యువకులకు విజ్ఞప్తి చేస్తున్నాం సార్.

డా. కె. రోశయ్య (ముఖ్యమంత్రి): అధ్యక్షా, యువకులు, విద్యార్థులు ఈ ఉద్యమంలో తమను తాము అర్పించుకుంటూ ఆహుతి కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రభుత్వం ఇలాంటి తొందరపాటు చర్యలకు, ఆవేశపూరితమైన చర్యలకు పాల్పడవద్దని పదే పదే బైట నుంచి విజ్ఞప్తి చేస్తున్నాము. గౌరవ శాసన సభ్యులు ఇక్కడ కూడా ప్రస్తావించారు కాబట్టి ఈ వేదిక నుంచి కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని విద్యార్థులందరకూ, ఆందోళనామనస్కులైన పెద్దవారికి మనవి చేసేది, దయచేసి సంయమనంతో పరిష్కారం చేసుకోవాలని.

అధ్యక్షా, నేనొక్కటే మనవి చేస్తున్నాను. సమస్య ప్రాధాన్యతను తగ్గించడం గాని, సమస్య లేదని గాని ఎన్నడూ వాదించే వాడిని కాను నేను. ఒక సమస్య ఉత్పన్నం అయింది. సమస్య పరిష్కారం మన శాసన సభ చేతిలో ఉంటే మనం ఇక్కడ చర్చించుకోవచ్చు, తీర్మానం చేసుకోవచ్చు, పరిష్కారం చెప్పవచ్చు. కాని అది మన చేతిలో లేనిది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది. వారు కూడా ఇష్యూ యొక్క తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ దశలో నేను విద్యార్థి లోకానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. మీరెంతో భవిష్యత్తు కలిగిన వారు. మీరు ఆశించిన రీతిలో ఆ ప్రయోజనాల్ని పొందితే ఆ ఫలితాన్ని మీరు కూడా అనుభవించవలసిన వారు. మీరు ఆత్మబలిదానం చేసుకోవడం వల్ల ఆ ఫలితాన్ని పొందే అవకాశం లేకుండా పోతుంది. ఇది ఎవరూ వాంఛించేది కాదు. పొలిటికల్ పార్టీలన్నింటికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థుల్ని, యువకుల్ని మనం కంట్రోల్ చేయవలసిన బాధ్యత మనపై వుంది. ఇది ఒక్క ప్రభుత్వ బాధ్యతే కాదు. అన్ని రాజకీయ పార్టీలదీ. బాధలో కూడా నాకు సంతోషం కలిగించిందేమిటంటే, నిన్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల జేఏసికి సంబంధించి, ప్రెస్ ద్వారా చూచాను, ఇకపై ఈ సమ్మెలు గాని, ఆత్మబలిదానాలు గాని వద్దు అని అన్నట్లు చూచాను. అది వాస్తవం అయితే చాలా ఉత్తమమైన పని. ఎవరైతే ఆందోళనా మనస్కులై వున్నారో, ఎవరైతే వారి బలీయమైన కోరిక కోసం ప్రాణాలను అర్పిస్తున్నారో, వాళ్లల్లో ఆలోచన రేకెత్తించి సంయమనంగా వుండాలని ఆలోచించడం ఒక మంచి పరిణామం.

అధ్యక్షా, పోలీసు యంత్రాంగానికి సంబంధించి ఒక సందర్భంలో కాదు, ప్రతి సందర్భంలోనూ నేను చెబుతూనే వున్నాను. సంయమనం పాటించండి. ఉద్రిక్తతకు లోనైన ప్రజానీకం గాని, విద్యార్థులు గాని కొంత దురుసుగా ప్రవర్తించినా; లేదా – రెండు రాళ్లు విసిరితేనో, ఆవేశపడితేనో తిరిగి మీరు కూడా ఆవేశపడి సమస్యకు పరిష్కారం కల్పించ లేరు. కొంచెం ఓపిక పట్టండనే మాట పదే పదే చెబుతున్నాను. ఇది ఈ సభ ద్వారా కూడా మనవి చేస్తున్నాను పోలీసులు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ కూడా. కొన్ని సార్లు వాళ్లు చెప్పేది, మా పైన రాళ్ల వర్షం పడుతూ వుంటే తప్పనిసరి పరిస్థితుల్లో ఆత్మరక్షణం కోసం తప్పనిసరై చేస్తున్నామని. అది కూడా దయచేసి, సంయమనం పాటించమని, ఇది అందరి కోరిక అని ప్రభుత్వ బలీయమైన కోరిక అని పోలీసులకు ఎప్పటికప్పుడు ఆదేశం ఇస్తున్నాం. లా అండ్ ఆర్డర్ పరిరక్షించవలసిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ బాధ్యతలో భాగంగా సంయమనం పాటించమనే మాట నేను కోరుతున్నాను. సభలో ప్రతి ఒక్కరి తరపున, ప్రతి ఒక్కరినీ కలుపుకుని, అందరం కలిసి యునానిమస్‌గా యువతను, యువతులని, విద్యార్థులను కోరుతున్నాను. వారికే కాదు, సమాజంలో ఇంకా కొందరికి ఉద్రేకాలు కలుగుతూ వుంటాయి, వారందరికీ మనవి చేసేది, మీరు ప్రశాంతంగా వుండి, పెద్దల ద్వారా, రాజకీయ పక్షాల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయండి అని. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్య తీవ్రతను గుర్తించి శ్రీ కృష్ణ కమిటీని వేశారు. ఆ కమిటీ కార్యదర్శి అనుకుంటాను అధ్యక్షా, ఈ రోజు సాయంత్రం వస్తున్నారు. రేపు నా వద్దకు కూడా వచ్చి కలిసే అవకాశం ఉంది. వారు వచ్చేక విధి నిర్వహణను కూడా మొదలు పెట్టి, ఈ సమస్య గురంచి, విభిన్నమైన ప్రాంతాలలో ఉన్న వారి ఆలోచనలను కూడా విని, పరిష్కరిస్తామనే మాట వారు చెప్పినట్లు పత్రికలలో వస్తోంది. పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా నేను మాట్లాడటం లేదు. కాని వారు పని మొదలు పెట్టబోతున్నారనే మాట అధికార పూర్వకంగా ప్రభుత్వానికి తెలిసింది కాబట్టి, నేను మనవి చేస్తున్నాను. వారు ఈ సమస్య తీవ్రతను, ఉద్రిక్తతను అర్థం చేసుకుని పరిష్కారించాలని ప్రయత్నం చేస్తున్నపుడు మనం సహకరించాల్సిన అవసరం ఉంది. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తరపున కూడా ఒకటికి నాలుగు సార్లు కేంద్ర హోం మంత్రి గారైనటువంటి చిదంబరం గారు కూడా '' ప్రశాంతంగా వుండండి, ప్రశాంత వాతావరణం కల్పించండి, ఈ కమిటీ పరిశీలన చేసి ఈ సమస్యకు సముచితమైన పరిష్కారం కల్పించేదానికి ఆలోచిస్తుంది, పరిస్థితులు తీవ్రంగా వుంటే ఉద్రిక్తతల మధ్య వుంటే కమిటీ ఫంక్షనింగు కూడా కష్టం అవుతుంది '' అని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన అదే. మనందరి ఆలోచన కూడా అదే కాబట్టి మనం ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూచుకోవాలి అధ్యక్షా.

ఉదాహరణకి, సమ్మె జరుగుతోంది. పోలీసులు తమ విధిగా సమ్మెను కంట్రోల్ చేయడానికి అన్ని ప్రయత్నాలూ చేయాలి. మధ్యలో ఉద్యమంలో ఉన్నవారు, ప్రభుత్వమే కాదు, సామాన్య ప్రజానీకం కూడా వారి విధులు నిర్వహించడానికి ఆస్కారం లేకుండా ఇబ్బందులు పడుతున్న రోజులు ఉన్నాయి. ఇవన్నీ కూడా సంక్లిష్టత పోయి, పరిష్కారం కావాలంటే అందరూ సంయమనం పాటించి, సమస్య పరిష్కారానికి ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరికైతే రిప్రజెంట్ చేయాలో వారికి, సమస్యపై ఏ ప్రాంతం వారైనా వారి భావాలను తెలియజేయాలి. నేను ముఖ్యమంత్రిగా మనవి చేస్తున్నాను. నాకు రాష్ట్రం అంతా ఒకటే. నేను కూడా ఒక ప్రాంతంలో పుట్టినప్పటికీ ఆ ప్రాంతంపై మమకారం గాని, మరో ప్రాంతంపై చిన్నచూపు గాని లేని వాడిని. ఈ బాధ్యత నిర్వహణ రాష్ట్రం అంతా ఒకటిగా చిత్తశుద్ధితో చూచుకునేవాడిని. అదే నాకు చేతనైనటువంటి విద్య.

నేను అందరికీ మనవి చేసేది, సమస్య పరిష్కారం వచ్చేవరకూ, పరిష్కారం కేంద్ర ప్రభుత్వ పరిధిలో నియమించబడిన కమిటీ పరిశీలనలో వున్నటువంటిది, అల్టిమేట్‌గా కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం చేస్తే, ఆ నిర్ణయానికి నేను బద్ధుడనై వుంటాను. నాకు ఎటువంటి భిన్నమైన ఆలోచనా లేదు. కాని దయచేసి, అందరికీ

మనవి చేస్తున్నాను,  మనం ఉద్రేకపడి, ప్రజలు ఉద్రేకపడే రీతిలో  ప్రసంగాలు చేసుకుంటే దాని వల్ల రాష్ట్రం చాలా తీవ్రమైన నష్టాలకు గురి అవుతుంది.

మ.12.10

మన ప్రసంగాలు కూడా  సంయమనంతో చేసుకుంటే మంచిది. ఈ సమస్య సున్నితమైంది. ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్న సమస్య. ఈ విషయంలో ఎవరి ఆలోచనలు వారికి ఉన్నాయి. ఆ ఆలోచనలన్నీ చెప్పాల్సిన చోట చెప్పాలే తప్ప,  మిగిలిన సందర్భాల్లో..... మనం ప్రజలకు మరో రకమైన సందేశాలను ఇవ్వకుండా ఉండాలని సభలో ఉన్న వారందరికి మనవి చేస్తున్నాను.  ఈ సభ నుండి ఏకగ్రీవంగా ప్రజానీకానికి ముఖ్యంగా యువతకు, విద్యార్థి విద్యార్థినులకు అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ అందరి తరఫున నేను కూడా తెలియజేసేదేమంటే, 'విద్యార్థులు మీ ప్రాణాలు చాలా విలువైనవి. ఈ రాష్ట్రానికి మీ ప్రాణాల అవసరం ఉంది.  దయచేసి, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మీ అందరి తరఫున నేను కూడా  విద్యార్థులను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) :  అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER :  I represent the total House.  అందరి తరఫున నేను చెప్పాను. If you want to make an appeal on behalf of your Party, it is open to you.

శ్రీ నారా చంద్రబాబునాయుడు :  అధ్యక్షా,  ఇది చాలా సున్నితమైన సమస్య. భావోద్వేగాలకు సంబంధించింది. రాష్ట్రంలో కొంత మంది భావోద్వేగాలకు లోనై ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వారి ఆత్మహత్యల పట్ల నేను విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను.  విద్యార్థుల ఆత్మహత్యలను చూస్తుంటే చాలా భాధ కలుగుతోంది.  పిల్లలు భావోద్వేగంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు.  విద్యార్థులు, యువత, కొంత మంది ఇంటలెక్చువల్స్ ఈ సమస్య పట్ల స్పందించి త్యాగాలకు పాల్పడుతున్నారు. వారందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో శాంతి యుతంగా ఆందోళనలు చేసుకొనే హక్కు అందరికి ఉంది.  కానీ మెమెంటరీగా, ఎమోషన్‌లో అటువంటివి జరిగే పరిస్థితి వస్తోంది.  దానికి ఏ మాత్రం తావు ఇవ్వవద్దని, సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికీ, రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా, సీమాంధ్ర వారిని కోరుతున్నాను. అలాగే ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ప్రభుత్వంలో ఉన్నందున పోలీసులకు చెప్పాలి.  సంయమనం అవసరం. అవతల వారు ఎమోషన్‌లో కొన్ని రాళ్లు వేసినా, ఆటువంటి కొన్ని సంఘటనలు చోటుచేసుకొన్నా, చాలా  చాకచక్యంతో, ఒక బాధ్యతతో,  ఎక్కడికక్కడ మీరు ప్రవర్తించాల్సిన అవసరం ఉంది.  ఇప్పటికే కొన్ని ప్రికాషన్స్ తీసుకొన్నట్లు ముఖ్యమంత్రి గారు చెపుతున్నారు.  అనుకోకుండా కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. వీటి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.  ఆ విధంగా ఉండాలని కూడా కోరుతున్నాను.  నిన్న ఢిల్లీలో జరిగిన లాఠీ ఛార్జీని కూడా ఖండిస్తున్నాను.   తెలుగు దేశం పార్టీ తరఫున, తెలుగుదేశం శాసనసభ పక్షం తరఫున విజ్ఞప్తి చేసేది ఏమంటే 'ప్రభుత్వం సంయమనం పాటించాలి.' ఆత్మ హత్యలకు పాల్పడ రాదని ప్రతిఒక్కరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ సభ తరఫున, సభలో ఉన్న అన్ని పార్టీల తరఫున, అప్పీల్ చేయడం జరిగింది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు కూడా స్పష్టంగా అప్పీల్ చేశారు.

## 2010-2011 సంవత్సరానికిపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి గారు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా ఈ రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌లోని ప్రతిపాదనలన్నీ సహేతుకంగా, సమతుల్యత పాటించే విధంగా లేవు. ప్రజల ఆలోచనలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కూడా లేవు. అందువల్ల ఈ ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటిని నేను వ్యతిరేకిస్తూ చర్చను ప్రారంభిస్తున్నాను.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, గౌరవనీయులైన మన రాష్ట్ర గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం, మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గానీ, తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రయోజనాలకు గానీ భారీ ఎత్తున ఉపయోగపడుతుందని భావించాల్సిన అవసరం లేదు. ఇది సామాజికి వర్గాలైన దళితులకు, గిరిజనులకు, బలహీన వర్గాల వారికి, మైనారిటీ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చే పరిస్థితి భూతద్దం పెట్టి చూసినా కనిపించడం లే దు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు దశ-దిశ మార్చే విధానం గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా కనిపించ లేదు. ఇది పాత చింతకాయ పచ్చడి లాంటి ప్రసంగం. దీంట్లో ప్రగతి శీలమైంది ఏదీ లేదు. మన రాష్ట్రం ఈ మధ్య ప్రకృతి విపత్తులను ఎదుర్కొంది. తెలంగాణా, తదతర ప్రాంతాల్లో కరవు విలయతాండవం చేసింది. రాయలసీమ, ఆంధ్రా ప్రాంతాల్లో భారీ వరదలు సంభవించాయి. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయి. ఈ వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజలను ఆదుకోడానికి చేసిన సహాయ చర్యలను చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. మన రాష్ట్రం 1065 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. ఈ కరవు నివారణ చర్యలు తీసుకోడానికి గాను నిధులు విడుదల చేసింది కేవలం 576 కోట్ల రూపాయలు మాత్రమే. ఇవి ఎక్కడా సరిపోవడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం వరదల్లో 90 మంది చనిపోయినట్లు చెప్పారు. కానీ, లెక్కకు రాని మరణాలు అనేకం సంభవించాయి. పశువులు చనిపోయాయి. ఇళ్లు కూలి పోయాయి. రోడ్లు దిగ్బంధనమైపోయాయి. మన రాష్ట్ర ప్రభుత్వం రూ.128.49 కోట్లు ఖర్చు చేసినట్లు చెపుతోంది. అది ఏ మూలకు సరిపోలేదు. పారిశ్రామిక వేత్తలు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థల వారు స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము కంటే ఎక్కువ సొమ్ముని విరాళాలుగా ఇచ్చారు. ఇటువంటి విరాళాలను కూడా ప్రజలకు సక్రమమైన పద్ధతిలో వినియోగించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. కొంత మంది స్వార్థపర శక్తులు 'శవాలపై పేలాలు ఏరుకొన్నట్లు' ఈ డబ్బుని దుర్వినియోగం చేసి, అవినీతి మయం చేసిన సంఘటనలు మన దృష్టికి వచ్చాయి.

పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కోకొల్లలుగా ప్రస్తావించినా స్పందన కరువైంది. వరదల్లో సర్వం కోల్పోయిన వారి నిమిత్తం సొమ్ము, వస్తువులు ఇచ్చిన దాతలు, మేము ఇచ్చిన నిధులను కూడా ఖర్చు చేయలేని పరిస్థితి వచ్చిందా అనే భావనలో ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చింది పది శాతమైతే, 90శాతం దాతలు ఇచ్చిన విరాళాలే అని నేను మనవి చేస్తున్నాను. కరవు, వరదల విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానం ఏమాత్రం బాగాలేదు.

అధ్యక్షా, ఆర్థిక మాంద్యం సమస్య ప్రపంచమంతా ఉంది. ఈ సంక్షోభం అమెరికా మొదలు అన్ని ప్రాంతాల్లో కూడా ఉంది. దీనికి కారణమెవరు? ఈ ఆర్థిక మాంద్యానికి అయా ప్రభుత్వాలు అనుసరించే విధానాలే కారణం.

మిస్టర్ స్పీకర్ : మీకు పది నిమిషాల సమయాన్నే కేటాయించాము. మీరు అమెరికా వెళ్లిపోతే మీరు చెప్పాల్సిన అంశాలన్నీ వెళ్లిపోతాయి.

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, ఈ ఆర్థిక మాంద్యం, అమెరికా వంటి విషయాల్లోకి వెళ్లి మాట్లాడితే నాకు మీరిచ్చిన సమయమంతా వృధా అయిపోతుంది. ఒక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తాను. ధరల పెరుగుదల ఏ స్థాయిలో ఉందో ఒక పర్యాయం గమనించండి. సామాన్య ప్రజలు బ్రతకలేకపోతున్నారు. 2004 సంవత్సరంలో బియ్యం ధర కేజీ రూ.13 గా ఉంటే, నేడు రూ. 40గా ఉంది. అంటే 208 శాతం పెరిగింది. సాధారణ బియ్యం ధర 2004లో రూ.9.60 పైసలు ఉంటే నేడు రూ.26లకు పెరిగింది. అంటే 171 శాతం పెరిగింది.

మ. 12.20

కందిపప్పు ధర 2004 లో రూ. 20 కె.జీ వుంటే యిప్పుడు రూ. 100 అయింది. అంటే 400 శాతం పెరిగింది అధ్యక్షా. మినపప్పు కె.జి. రూ. 22 వుంటే అది యిప్పుడు రూ. 90 అయింది. అంటే 306 శాతం పెరిగింది. చింతపండు కే.జీ రూ. 20 ఉండేది, ఇప్పుడు అది రూ. 50 కేజీ అయింది. అంటే 150 శాతం పెరిగింది. పంచదార కె.జీ. రూ. 13 వుండేది. ఇప్పుడు అది కె.జీ రూ. 50 అయింది. అంటే 280 శాతం పెరిగింది.

ఈ రోజు గరీబీ హఠావో నినాదాలు కానీ, హమ్ ఆప్‌కీ పథకాలు గాని, పథకాలు మంచివి అయినా ఫలితాలు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. రైతన్నల బాధలు చాలా తీవ్రంగా పెరిగిపోయాయి. చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఇలాంటి దుర్భరమైన పరిస్థితిలో ఈ రోజు మన రాష్ట్రం వుంది. నేను ఈ సందర్భంగా చెప్పేదేమంటే ప్రభుత్వం చెప్పేటువంటి మాటలకు చేసే విధానాలకూ తేడా వుంది. ఈ నాడు మన ప్రభుత్వం గత ప్రభుత్వం యిచ్చిన సబ్సిడీలలో కోత విధించింది. మన వద్ద డబ్బు లేకపోవడం మూలంగానే ప్రభుత్వం ప్రజల వద్ద వున్న రేషన్ కార్డులను తొలగిస్తున్నది.

ఇక మధ్యాహ్న భోజన పథకంలో నెలల తరబడి అంటే, దాదాపు 9 లేక 10 నెలల నుంచి ఈ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో వున్న బిల్లులను యివ్వలేదు. అదే విధంగా విశాఖపట్నం వంటి ప్రాంతంలో విద్యార్థులపై ఈ విషయమై అమానుషంగా లాఠీ చార్జ్ చేసిన సంఘటనలున్నాయి.

ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌లో పని చేసిన వారికి యింకా బిల్లులు రానటువంటి పరిస్థితి వుంది. మైనింగ్ మాఫియాలు యథేచ్ఛగా తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మా మాటలను వినాలధ్యక్షా.

మన రాష్ట్రంలో ప్రాముఖ్యత కలిగిన సింగరేణి పరిశ్రమ వుంది. అది కాకుండా తాడిచెర్ల బొగ్గు గనులను ప్రైవేటు వారికి యివ్వడం కొరకు ఒక అగ్రిమెంటు జరిగింది. ఆ విషయమై ప్రజలు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయగా, ఆ బొగ్గుగనులను ప్రైవేటు వారికి యిచ్చేటు వంటి అగ్రిమెంటును తొలగించి మన రాష్ట్రంలోని ప్రాముఖ్యత కలిగిన సింగరేణి కంపెనీ యాజమాన్యం ద్వారా వారికే యిచ్చే విధంగా ఆదేశాలను యిచ్చారు అధ్యక్షా. అది మేము చూశాము అధ్యక్షా. అందుకు మేము మన రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య గారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

ఈ రోజు అన్ని జిల్లాలకు యూనివర్శిటీలను యిచ్చేట్లుగా ప్రభుత్వం వారు వాగ్దానం చేశారు. నేనంటున్నాను ఆదిలాబాద్ జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా. అందులో యూనివర్శిటీని మీరు యిచ్చారా? అధ్యక్షా, అక్కడ ఒక మెడికల్ కాలేజీ శాంక్షన్ అయితే, దానిని గత ప్రభుత్వం మరో జిల్లా కేంద్రానికి తరలించడం జరిగింది. కాబట్టి నేను కోరేది ఈ ప్రభుత్వం అన్ని జిల్లాలకూ యూనివర్శిటీలను యిస్తామని చెప్పారు కాబట్టి, ఆదిలాబాద్ జిల్లాలో కూడా ఒక యూనివర్శిటీని తప్పకుండా ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఈ రోజు భూమి పంపిణీ మా ప్రధానమైన ఎజెండా అని ప్రభుత్వం ముందుకు వచ్చింది. గౌ. రాజశేఖర రెడ్డి గారు భూ పంపిణీ చేసి తీరుతాము అన్నారు. కొంత ప్రారంభం చేసిన మాట వాస్తవమే. అయితే, ఫలితాలు రాలేదు. కోరిక నెరవేరలేదు. ఇంకా యిప్పటికీ కోటి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి వున్నది. దానిని పేద వారికి పంచవలసిన అవసరం వున్నది.

ఈ రోజు డిబిఆర్ మిల్ అన్నది ప్రభుత్వ రంగ పరిశ్రమకు సంబంధించినటువంటిది. అది హైదరాబాదు నడిబొడ్డున వుంది. దానికి సంబంధించిన భూమి కూడా హైదరాబాదు నడిబొడ్డున వుంది. అంటే ఆ భూమి అంతా ప్రభుత్వానికి సంబంధించినది. కాని ఆ భూమిని కొంత మంది ప్రైవేటు కాంట్రాక్టర్సుకు అప్పగించేందుకు మన సభలో వుండే కొద్దిమంది ప్రముఖులు లోపాయికారీగా ప్రయత్నం చేసి ప్రభుత్వం నుంచి వారికి యిప్పించే విధంగా ఆదేశాలు కూడా జారీ చేసినటువంటి పరిస్థితి యిప్పుడు వుంది. అందువల్ల తమ ద్వారా మనని చేసేదేమంటే ,అటువంటి ఆదేశాలను జారీచేయడాన్ని నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

మరో విషయం యిక్కడ ప్రస్తావించడం సముచితం అయినదని భావించి నేను తమ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ప్రాంతీయ అసమానతలు అసలు ఎందుకు పెరిగాయి? ఎక్కడ నుంచి అవి పెరిగాయి? మన నాయకుల విధివిధానాలలో, మన నాయకులు చేసిన ప్రసంగాలలో , వారు ఆచరణలో

చేసినటువంటి తప్పుల వల్లనే , ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. దానితోనే ప్రత్యేకమైనటువంటి ఉద్యమాలు వస్తున్నాయి. నేను ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే, కీ.శే. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు గారు 610 జీవోను తీసుకు రావడం జరిగింది. దానిని అప్పుడు వారూ అమలు చేయలేదు. ఇప్పుడు మీరూ అమలు చేయలేదు. దీనికి సంబంధించి పోలీసు డిపార్టుమెంటు వారు సుప్రీం కోర్టులో కేసు వేశారు. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నది, ఈ రోజు హైదరాబాదు ఫ్రీ జోన్‌గా వుండాలన్న పదం వచ్చింది. అప్పటి నుంచి ప్రభుత్వం తీసుకోవలసిన విధంగా చర్యలు తీసుకోకపోవడం మూలంగా, ఈ ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. మరొక సారి హైదరాబాదు ఫ్రీ జోన్ అన్న పేరుతో యిక్కడ గొడవలు జరిగాయి. కాబట్టి నేను మనవి చేసేదేమంటే యిలాంటివి జరగడానికి ప్రభుత్వం తప్పే కారణమని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఈ 610 జీవోను అమలు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

అధ్యక్షా, తమరు కూడా ఈ విషయమై చెప్పాల్సి వుంది. గత శాసన సభలో మనం ఈ విషయమై మాట్లాడటం జరిగింది. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి , ఈ విషయాలన్నింటినీ ఢిల్లీకి చేరవేశారు. ఆ నాడు కూడా అటూ యిటూ అందరం కూడా ఈ విషయాలపై మాట్లాడిన వారమే.

మా వల్లనే తెలంగాణ వస్తుంది. మేమే తెలంగాణా తెస్తాము. తెలంగాణ తెచ్చేది మేమే, తెలంగాణ యిచ్చేది మేమే .......

మిస్టర్ స్పీకర్ : మల్లేష్ గారూ, ఒక నిమిషం . మీరు ఈ విషయమై బడ్జెటులో మాట్లాడండి.

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం అధ్యక్షా. ఒక్క అయిదు నిమిషాలు అధ్యక్షా. తెలంగాణా అనగానే బంద్ అంటే ఎలా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్: మల్లేష్ గారూ, మైక్ కట్ చేస్తాను. Do not attribute motives to the Chair. మీకు టైం టెన్ మినిట్స్ యిచ్చాను. టెన్‌మినిట్స్‌లో మీరు కంక్లూడ్ చేయండి. That is my request.

శ్రీ జి. మల్లేష్ : సార్, తమరి ద్వారా ప్రభుత్వానికి చెప్పేదేమంటే , ఈ తెలంగాణాకు సంబంధించిన విషయంలో మనం గతంలో యిక్కడ చర్చించాము. ఈ విషయాలను ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి చేరవేసినారు. అక్కడ కేంద్ర ప్రభుత్వం వారు కోర్ కమిటీ మీటింగు జరిపి ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో తెలంగాణా తీర్మానించబడుతుంది. తెలంగాణా ప్రక్రియ ప్రారంభమైందని డిసెంబరు 9 వ తారీకునాడు కేంద్ర హోం మంత్రి గారు ప్రకటన చేశారు. ఆ నాడు అంగీకరించినటువంటి వారే , మర్నాడు దీనిని అంగీకరించినటువంటి వారే ఈ ప్రాంతీయ అసమానతలను సృష్టించడానికి రెచ్చగొట్టే విధంగా ఉద్యమం చేపట్టడం వల్ల మళ్లీ యిది వెనుకకు పోయింది.

అధ్యక్షా, నేను తప్పుపట్టడం లేదు. ఈ రోజు తెలంగాణాకు ఆంధ్రులు శత్రువులు కాదు. ఆంధ్రాకు తెలంగాణా వారు శత్రువులు కారు. అన్నదమ్ములుగా వున్నటువంటి వారు. విడిపోయేటువంటి సమయం ఆసన్నమైంది. ఆ తర్వాత చిదంబరం గారు సమావేశానికి అన్ని పార్టీలనూ పిలిచారు. ( అంతరాయం)

ఇంత రావణ కాష్ఠం జరుగుతూ వుంటే, ఒక రెండు లైన్సు వేయడానికి నీళ్లకు సమయం లేదా అధ్యక్షా? ఈ ప్రభుత్వం వారే గర్వంగా చెప్పుకోవచ్చు శ్రీకృష్ణ కమిషన్‌ను మేమే వేశామని. అది కూడా చెప్పుకోవడానికి యిది కాలేదు. గవర్నర్ ప్రసంగం చూసినా, రాష్ట్రపతి ప్రసంగం చూసినా, ఈ రోజు ముఖ్యమంత్రి గారి ప్రసంగం చూసినా ........(మైకు కట్ అయింది)

మిస్టర్ స్పీకర్ : థాంక్యూ, థాంక్యూ మల్లేష్ గారూ. కిషన్ రెడ్డి గారూ మీరు మాట్లాడండి.

మ.12.30

శ్రీ జి. కిషన్‌రెడ్డి: 15 ఫిబ్రవరి ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్‌గారు 45 పేజీల తెలుగు ప్రసంగపాఠం చూసిన తరువాత ఈ రోజు రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న ప్రధానమైన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంగురించి ఒక్క మాట మాట్లాడకపోవటం చూస్తుంటే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా, లేదా అనే విషయమై ఈరోజు ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. అందువలననే ఈ రకమైన ఆందోళనలు ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. దీనికి ఉదాహరణగా 17వ తేదీనాడు హోంమినిస్టర్‌గారు ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చారు. ఈ ప్రభుత్వంపైన ఎందుకు విశ్వాసం లేదో చెప్పటానికి ఇది ఒక తాజా ఉదాహరణ. హోంమినిస్టర్‌గారు ఇచ్చిన నోట్‌లో తెలంగాణా విద్యార్థులపై బనాయించిన కేసులను ఉపసంహరించుకోవాలని కేంద్రహోంశాఖ మంత్రి.............

MR.SPEAKER: Kishan Reddy Garu, that is over. Already we have discussed it. Please confine to the subject.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈరోజు ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయి, ఉద్యమాలు ఎందుకు పెరుగుతున్నాయో చెప్పటానికి ఉదాహరణగా మాత్రమే ఈ విషయాలు చెబుతున్నాను. హోంమినిస్టర్‌గారు దేశ ప్రజల సాక్షిగా టెలివిజన్స్ ముందు మాట్లాడుతూ కేసులు ఉపసంహరించుకుంటామని చెప్పారు. ఆవిధంగా చెప్పినప్పటికీ మాకు ఇప్పటివరకు ఇన్ఫర్మేషన్ రాలేదని రాష్ట్రప్రభుత్వం లిఖితపూర్వకమైన జవాబు నాకు ఇచ్చింది. అంటే కేంద్రప్రభుత్వ హోంమంత్రి ★★ * మాటల మీద విశ్వాసం ఉంచాలా, ఉంచకూడదా?

MR. SPEAKER: Name will not go on records.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈరోజు శ్రీకృష్ణ కమిషన్ కమిటి వేసిన తరువాత కూడా ఎందుకు ఆందోళనలు జరుగుతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

---

* Expunged as ordered by the Chair.

తెలంగాణా ఉద్యమం ఈనాటిది కాదు. 50 సంవత్సరాల చరిత్ర ఉన్న ఉద్యమం ఇది. హైదరాబాద్ రాష్ట్రంగా తెలంగాణా జిల్లాలు ఉన్నాయి. ఇది బ్రిటీష్ పరిపాలనలో లేదు. నిజాం పరిపాలనలో ప్రత్యేకంగా ఉన్నది. 15 ఆగస్ట్, 1947 నాడు దేశం అంతటా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుంటే, బ్రిటీష్ పరిపాలననుండి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తెలంగాణాకు విముక్తి దొరకలేదు. ఈ 10 జిల్లాలకు సంవత్సరం ఆలస్యంగా, అనగా సెప్టెంబర్ 4, 1948 నాడు స్వాతంత్ర్యం వచ్చింది. ఒక సంవత్సరం ఒక నెల రెండు రోజుల తరువాత స్వాతంత్ర్యం వచ్చింది. దేశమంతా మూడు రంగుల జెండాతో పండుగ చేసుకుంటుంటే ఇక్కడ అనేక రకాలుగా అన్యాయాలకు, అక్రమాలకు ఈ పది జిల్లాలు గురవ్వటం జరిగింది.

శ్రీ ఎమ్. లింగారెడ్డి(ప్రొద్దుటూరు): అధ్యక్షా, .............................. (అంతరాయం)

MR. SPEAKER: Please take your seat. Advise the Member to take his seat.

శ్రీ ఎమ్. లింగారెడ్డి: అధ్యక్షా, .............................. (అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: 1948 నుండి 1952 వరకు 4 సంవత్సరాలు తెలంగాణా జిల్లాల్లో సివిల్ అండ్ మిలటరి పాలన కొనసాగింది. 1940నుండి భారతదేశంయొక్క మొట్టమొదటి జనరల్ ఎలక్షన్స్‌లో బూర్గుల రామకృష్ణారావుగారు తెలంగాణా జిల్లాలతో కలిసినటువంటి హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి అయ్యారు.

శ్రీ ఎమ్. లింగారెడ్డి: అధ్యక్షా, .............................. (అంతరాయం)

MR.SPEAKER: Linga Reddy Garu, please take your seat. Advise the Member to take his seat.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈరోజు చాలా దురదృష్టం ఏమంటే ఫజల్ అలీ కమిషన్ రిపోర్ట్‌లో కూడా తెలంగాణా జిల్లాల ప్రజల అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేసింది. ఆరోజు ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూగారు నిజామాబాద్ వచ్చినప్పుడు ఏమి చెప్పారంటే, "మీరు ఇప్పుడు కలసి ఉంటున్నారు, మీ ఇష్టం లేకపోతే విడిపోవచ్చు" అని జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిన విషయానికి సంబంధించిన నోట్‌ను మీద్వారా నేను ప్రభుత్వానికి అందచేస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా మీకు పంపిస్తున్నాను.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు గౌరవ సభాపతికి పత్రం సమర్పించారు)

1956లో పెళ్లిచూపులు ఏవైతే ఏర్పాటుచేశారో తెలంగాణాను ఆంధ్రప్రదేశ్‌లో కలపటాన్ని ఆరోజే వ్యతిరేకించిన విషయాన్ని మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: Confine to Governor's Address.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈరోజు అనేక రకాల సంఘటనలు జరిగాయి. బలవంతంగా కాపురం చేయలేము. పెళ్లి చూపులప్పుడే వద్దన్నారు, ఎంగేజ్‌మెంట్ అప్పుడు వద్దన్నారు. అయినప్పటికీ పెళ్లి కూడా చేశారు. గొడవలు వచ్చిన ప్రతిసారీ కూడా మేము విడిపోతామన్నారు.

(అధికారపార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గవర్నర్స్ అడ్రస్‌పై మాట్లాడేప్పుడు వైడ్ రేంజ్ ఉంటుంది. He is losing his time, అంతే.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఎన్ని ఉద్యమాలు జరిగాయి, ఎంతమంది చనిపోయారు? 1955నుండి మొదలుపెడితే ఈరోజువరకు అనేకమంది బలిదానం అయ్యారు. అనేకమంది చనిపోయారు. ఆరోజునుండి ఈరోజువరకు తెలంగాణాకు సంబంధించిన జనులందరూ సపరేట్‌గా ఉందామని చెబుతూ వచ్చరు. ప్రత్యేకంగా నేను ఒక్క విషయం మీద్వారా కోరుతున్నాను. ఎలాగూ ప్రజలను విడిపోమని అనటంలేదు. పరిపాలనా సౌలభ్యం రీత్యా, తెలంగాణా ప్రజల మనోభావాలను గౌరవించి రెండు రాష్ట్రాలుగా ఈ ఆంధ్రప్రదేశ్‌ను చేయమంటే ఎందుకు ఆవేదన చెందుతున్నారని అడుగుతున్నాను. ఈరోజు ప్రజలను మీరు అర్థంచేసుకోవలసిన అవసరం ఉన్నది. మనం అన్నదమ్ములుగా విడిపోదాము. ఈరోజు హిందీ మాట్లాడేవారికి 9 రాష్ట్రాలు 9 మంది ముఖ్యమంత్రులు ఉంటే తెలుగు మాట్లాడేవారికి ఇద్దరు ముఖ్యమంత్రులు ఎందుకు ఉండకూడదని అడుగుతున్నాను. రెండు రాష్ట్రాలు ఎందుకు ఉండకూడదు? ఇద్దరు ముఖ్యమంత్రులు ఎందుకు ఉండకూడదు? ఈరోజు ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది.

(అధికారపార్టీ సభ్యులనుండి అంతరాయం)

MR. SPEAKER: Please take your seats.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ రెండు రాష్ట్రాలను సమాంతరంగా అభివృద్ధి చేసుకుందాము, వేగవంతంగా అభివృద్ధి చేసుకుందాము. తెలుగు మాట్లాడేవారికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని ప్రపంచ దేశాలముందు తెలుగువారందరం గర్వంగా ఎలుగెత్తి చాటుదాం. ఆరకంగా మనందరం

ఈరోజు ప్రజలను ఒప్పిద్దాము. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే వచ్చే లాభాలగురించి కూడా సీమాంధ్రలో ఉన్న ప్రజలకు చెప్పే బాధ్యత మనది. ఎన్నికల ప్రణాళికలో ఈరోజు అన్ని పార్టీలు తెలంగాణాకు అనుకూలంగా ప్రస్తావించాయి.

(అధికారపార్టీ సభ్యులనుండి అంతరాయం)

MR.SPEAKER: Please take your seats. I think Member has the right to talk. Let him talk what he wants to talk. ఆయనకు ఇచ్చిన టైమ్‌లో కన్‌క్లూడ్ చేస్తారు. Please take your seats. కిషన్‌రెడ్డిగారూ, దీనిపైన ఆల్‌రెడి ఒక కమిటి వేయటం జరిగింది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈరోజు నేను కోరేది ఒక్కటే. ఈరోజు సీమాంధ్రకు చెందిన ప్రజలకు చెబుదాము. అన్ని రాజకీయపార్టీలపై ఈ బాధ్యత ఉన్నది. ఎందుకంటే ఎన్నికల ప్రణాళికలలో, మన మేనిఫెస్టోలో అన్ని రాజకీయపార్టీలు తెలంగాణా అంశాన్ని పెట్టుకున్నాము. తెలంగాణా రాష్ట్రానికి అనుకూలంగా, తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటుచేద్దామని అందరం అనుకున్నాము కాబట్టి ఈరోజు అన్ని రాజకీయ పార్టీలపైన ఒక బాధ్యత ఉన్నది.

డా. ఎస్. శైలజానాథ్(శింగనమల): ఇంతకుముందే ప్రశాంతంగా ఉండటం కోసం మనందరం ఇక్కడ తీర్మానం చేసుకున్నాము. ఒకటే మాట, తెలంగాణాకంటూ ద్రోహం, మోసం చేస్తే బి.జె.పి. తప్ప మరొకరు కాదు, కాదు.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మీరు నా రెస్క్యూకు రావాలి. నేను ఏమీ అన్‌పార్లమెంటరీ పదాలుగాని, ఎవరినీ రెచ్చగొట్టే విధంగాగాని మాట్లాడలేదు.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డిగారూ, నా రిక్వెస్ట్ ఏమంటే it is a very sensitive subject. A Committee has been constituted. You please give your opinion there. ఇట్లా మనం రెచ్చగొట్టుకుంటే ఇబ్బంది వస్తుంది. I request that you please confine to the subject.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఒక్క మాటైనా నేను రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్లయితే మీరు డిలీట్ చేయండి. ఎన్నికలకుముందు అన్ని రాజకీయపార్టీలు వారివారి ఎన్నికల ప్రణాళికలలో తెలంగాణా రాష్ట్రానికి అనుకూలంగా తీర్మానాలు చేశాము. ఎన్నికల మేనిఫెస్టో రూపంలో ప్రజలముందు పెట్టి ఓట్లు అడిగాము. ఎన్నికలు అయిన తరువాత కూడా స్పీకర్‌గారి సమక్షంలో, మీవద్ద జరిగిన సమావేశంలోగాని, ముఖ్యమంత్రిగారివద్ద జరిగిన సమావేశంలోగాని అన్ని పార్టీలు తెలంగాణాకు అనుకూలంగా తీర్మానం పెట్టండని అందరం ఒప్పుకున్నాము కాబట్టే ఈరోజు మన బాధ్యత అని చెబుతున్నాను. రాజకీయ పార్టీలన్నీ 'యు టర్న్' చేశారు కాబట్టే ఈ రోజు ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి, ఈ లాఠీ ఛార్జ్‌లు జరుగుతున్నాయి, ఈ ఆత్మార్పణలు జరుగుతున్నాయి, ఈ

బలిదానాలు జరుగుతున్నాయి, ఈ ఆందోళనలు జరుగుతున్నాయి. విద్యార్థులు విద్యా సంవత్సరాలు నష్టపోతున్నారు. దీనికి పూర్తి బాధ్యత రాజకీయపార్టీలదే. రాజకీయపార్టీలు వేసిన వెనుకడుగు కారణంగా, రెండు నాల్కల ధోరణి కారణంగా, అవకాశవాదం కారణంగా ఇది జరుగుతున్నది. సీమాంధ్ర పేరుతోగాని, సమైక్యాంధ్ర పేరుతోగాని, తెలంగాణా పేరుతోగాని జరుగుతున్న ఆందోళనలకు మనం బాధ్యత వహించాలి. రాజకీయపార్టీలం మనం నిర్ణయం తీసుకుని ఈరోజు తెలంగాణా రాష్ట్రానికి అనుకూలంగా, ఎన్నికల ప్రణాళికలద్వారా ప్రజలకు చెప్పిన మాటలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలి.

MR. SPEAKER: One minute to go.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. అందరూ నన్ను డిస్టర్బ్ చేశారు, నన్ను మాట్లాడనీయలేదు.

MR. SPEAKER: No, one minute to go.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈరోజు నేను కోరేది ఒక్కటే. అనేకమంది విద్యార్థులు సూసైడ్ నోట్స్ పెట్టుకుని చనిపోతున్నారు. ఎన్ని సూసైడ్ నోట్స్ ఉన్నాయో వాటన్నింటినీ పుస్తకంగా ప్రచురించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER: Please maintain restraint.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ రోజు ఆత్మహత్యలను, ఆందోళనలు అరికట్టవలసిన అవసరం ఉన్నది. అన్ని రాజకీయపార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఉన్నది. ఈ రాష్ట్రంలో పరిపాలన ఎవరిపైన నడుస్తోందో నాకు అర్థంకావటంలేదు. ఏ అదృశ్య శక్తి ఈ పరిపాలనను నడిపిస్తుందో అర్థంకావటంలేదు. పోలీసు లాఠీఛార్జ్ జరిగినా ముఖ్యమంత్రిగారు నాకు తెలియదంటారు. మంత్రులు రాజీనామా చేసినా నాకు తెలియదంటారు. ఈరోజు ఈ ప్రభుత్వాన్ని ఏదో అదృశ్య శక్తి నడిపిస్తోంది. అనేకమైన విషయాల్లో హైకోర్ట్‌కు వెళ్లి పర్మిషన్ తీసుకుని మేము ఊరేగింపులు చేయాల్సి వస్తోంది. ఎవరైనాసరే హైకోర్ట్‌కు వెళ్లాలి లేకపోతే హైకమాండ్‌కు చెప్పాలి. ముఖ్యమంత్రిగారికి ఈ ప్రభుత్వంపైన కమాండ్ లేదు. హైకోర్ట్, హైకమాండ్, అదృశ్య శక్తి. ఈ ప్రభుత్వానికి కమాండ్ లేదు.

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేను పూర్తిచేస్తున్నాను. మేము కూడా మూడు రాష్ట్రాలు ఏర్పాటుచేశాము. ఒక్క లాఠీఛార్జ్‌లేదు, ఒక్క రక్తపాతం లేదు.

మ.12.40

ఆ రోజున లాలూ ప్రసాద్ యాదవ్ గారు బీహార్‌ను విడదీయాలంటే నా శవం మీద నడుచుకుంటూ వెళ్లాలని చెప్పారు.

మిస్టర్ స్పీకర్‌: లెటజ్ నాట్ గో ఇన్‌టు నేమ్స్........... (మైకు ఆపివేయబడింది)

మిస్టర్ స్పీకర్‌: రంగారెడ్డి గారూ మాట్లాడండి.........

శ్రీ జి.కిషన్ రెడ్డి: అయిపోయింది అధ్యక్షా, కంప్లీట్ చేస్తాను......(మైకు ఇవ్వబడిన తరువాత......) మూడు రాష్ట్రాలలో అప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఒప్పించి మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. డిసెంబర్ తొమ్మిదవ తేదీన ప్రత్యేక రాష్ట్రమిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి★★ * ఇన్ ప్రిన్సిపుల్‌గా ప్రకటించారు కూడా.

మిస్టర్ స్పీకర్‌: నో నేమ్స్ విల్ గో ఆన్ రికార్డ్స్ ......

శ్రీ జి.కిషన్ రెడ్డి: కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణా ప్రజలను, ఆంధ్ర ప్రజలను ఒప్పించి ఈ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా, ప్రశాంతంగా పరిష్కరించాలి. ఎందుకంటే అన్ని రాజకీయ పార్టీలు ఈ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని తమ ఎన్నికల ప్రణాళికలలో పెట్టి హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీకి కట్టుబడి ఈ రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా (మైకు ఆపివేయబడింది.....)

మిస్టర్ స్పీకర్‌: దట్సినఫ్...... థాంక్యూ కిషన్ రెడ్డి గారూ.....

SRI AKBARUDDIN OWAISI (without mike ): So many youth are committing suicides. They were in power for five years. Are you not responsible for it? What is this sir?

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! بی۔جے۔پی۔ والے آج علحدہ تلنگانہ کے قیام کی بات کررہے ہیں۔ اس سے قبل ان کی این۔ڈی۔اے۔ کی حکومت نے، جس میں تلگودیشم پارٹی بھی شامل تھی، برسوں تک مرکز میں حکومت کی، لیکن اس وقت علحدہ تلنگانہ کے قیام کے سلسلہ میں کوئی قدم نہیں اٹھایا۔ اگر وہ اس سلسلہ میں سنجیدہ ہوتے، تو اسی وقت علحدہ تلنگانہ کا قیام عمل میں لے آتے، لیکن انہوں نے اس وقت کچھ نہیں کیا۔

* Expunged as ordered bythe Chair.

మిస్టర్ స్పీకర్‌: ఐరిక్వెస్ట్ యు టులీవిట్ దేర్...... గవర్నమెంట్ విల్ ఆన్సర్ ఫర్ దట్...... రంగారెడ్డి గారూ, పదినిమిషాల్లో ముగించండి.....

శ్రీ జూలకంటి రంగా రెడ్డి: సార్, మన రాష్ట్ర గవర్నర్ గారి మొన్నటి ప్రసంగం మన రాష్ట్ర ప్రజల యొక్క సమస్యల్ని ప్రతిబింబించే విధంగా లేదు. వాస్తవానికి దగ్గరగా, మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా వారు చేసిన ప్రసంగంలో ఆ మాటలు కనిపించలేదని మేం చెప్పదలచుకున్నాము. ఒకవైపు రాష్ట్రం అభివృద్ధి అవుతుందని చెబుతున్నారు. అంటే 2004 నుండి 2008 వరకు రాష్ట్ర అభివృద్ధి పెరుగుదల రేటు 19 శాతం అని చెప్పారు. తరువాత ఇప్పుడు ఐదు శాతానికి పడిపోయిందని చెప్పారు. 19 శాతం నుండి ఐదు శాతానికి పడిపోయిందంటే అభివృద్ధి ఏవిధంగా జరిగినట్లు? దీనిపై ప్రజలను ఏ రకంగా ఒప్పించే ప్రయత్నం చేస్తారో చెప్పాల్సిన అవసరమున్నది. మీరు ఒక లక్షా మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టారు పోయిన సంవత్సరం. దాని తరువాత పది శాతం రివైజ్ చేశారు. ఈ లక్షా మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో మీరు ఎంత ఖర్చు పెట్టారు, దేనికి ఎంతెంత కోత పెట్టారన్న విషయాలు తమరికి తెలుసు. అందరికీ తెలుసు. ఆ వివరాలు ఇందులో ఇవ్వలేదు. పోయిన సంవత్సరపు బడ్జెట్‌ను ఖర్చు పెట్టుకోవటానికి ఇంకా 40 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. ఈ లోపల ఏ విధంగా ఆ డబ్బును ఖర్చు పెట్టాలనుకుంటున్నది స్పష్టంగా లేదు. అందుకని వాస్తవ పరిస్థితులకు దగ్గరగా లేదనే మాట స్పష్టంగా కనపడుతున్నది.

జలయజ్ఞం అనేది మనం యజ్ఞం చేసుకొనటానికి పనికొచ్చే ఒక కార్యక్రమంగా ఉంది తప్పఇంకొకటి కాదు. ఇవ్వాళ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు ఐదు జిల్లాలలో శంఖుస్థాపన చేశారు. కాంతనపల్లి ప్రాజెక్టు ఈ బడ్జెట్‌లో కేటాయింపులకు నోచుకోలేదు. ఐదు భారీ ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం వాటి నిర్మాణాన్ని తీసుకోవటానికి చాలా ఉత్సాహంగా ఉందని గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఎప్పుడూ ఇదే మాట చెబుతున్నారు తప్ప అది జరగటం లేదు. అది జరుగుతుందా లేదా అన్నది చెప్పాల్సిన అవసరమున్నది. అదేవిధంగా ఇప్పటివరకు 19.96 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 3.8 లక్షల ఎకరాల స్థిరీకరణకు సాగునీటి వసతి కల్పించినట్లు గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పటం జరిగింది. కాని 5.12.2009 న జరిగిన ఎస్టిమేట్స్ కమిటీ సమావేశానికి ఇరిగేషన్ శాఖాధికారులు ఇచ్చిన నివేదికలో 11.65 ఎకరాల కొత్త ఆయకట్టుకు, 1.19 లక్షల ఎకరాల స్థిరీకరణకు సాగు నీటివసతి కల్పించినట్లు తెలియజేయటం జరిగింది. గవర్నర్ గారి ప్రసంగంలో ఒక రకంగా ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇంకొక రకంగా ఉంది. ఇరిగేషన్ శాఖాధికారులిచ్చిన నివేదికలో మరో రకంగా చెబుతున్నారు. ఈ విధంగా ఒక దానికీ ఇంకొక దానికి పొంతన లేకుండా మీరు ఈ హౌస్‌ను తప్పదారి పట్టించి ప్రజలకు రాంగ్ మెసేజ్ ఇవ్వటం జరుగుతున్నది. ఇది సరియైనది కాదు. ఇవ్వాళ మీరు పలు ప్రాజెక్టులు పూర్తయ్యి ఆయకట్టుకు నీరు అందుతున్నదని చెబుతున్నారు. గత ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన కడప జిల్లా వెలిగల్లు ప్రాజెక్టుకు 24 వేల ఎకరాలకు నీరు అందుతున్నదన్నారు. కాని చుక్క నీరు అందటం లేదు. ఆయన ప్రారంభించిన అర్థగంటకే అది ఆగిపోయింది. ఆదిలాబాదు జిల్లాలోని సుద్దవాగు ప్రాజెక్టు క్రింద 14 వేల ఎకరాలకు నీరిస్తామన్నారు. కాని అక్కడ ఒక ఎకరంకు కూడా నీరు పారే పరిస్థితి లేదు. అలాగే మత్తడివాగు ప్రాజెక్టును ఆగస్టు,2009న రాజశేఖర రెడ్డి గారు ప్రారంభించారు. నాలుగు వేల ఎకరాలకు నీరు విడుదల చేశారు. కాని కాలువలే లేవు దానికి. అందువల్ల నీరు పోయే పరిస్థితి లేదు. ఇక మా నల్గొండ జిల్లాలోని ఎ.ఎమ్.ఆర్ ప్రాజెక్టు క్రింద 1.92 లక్షల ఎకరాలకు నీరందుతుందన్నారు. కాని 50 ఎకరాల కంటే అదనంగా ఒక్క ఎకరంకు కూడా నీరు పోయే పరిస్థితి లేదు. అదేవిధంగా తోటపల్లి, గుండ్లకమ్మ మొదలైన ప్రాజెక్టులు పూర్తి కాకపోయినా, నీరు

అందకపోయినా మీరు ప్రాజెక్టులు పూర్తయ్యాయని, నీరు అందుతున్నదని తప్పుడు లెక్కలు చెబుతున్నారు....

మిస్టర్ స్పీకర్: సత్యదూరంగా చెబుతున్నారని చెప్పండి ...

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సరే సార్, సత్యదూరమైన విషయాలను చెబుతున్నారు. అదేవిధంగా కరువు పరిస్థితులకు సంబంధించి 1068 మండలాలు కరువుకు గురయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. కరువు మండలాల కోసం రూ. 576 కోట్లు విడుదల చేశామన్నారు. అవి ట్రెజరీల్లో మూలుగుతున్నాయి తప్ప ఒక్క రైతుకు కాని, ఏ ఒక్కరికి కాని ఇప్పటివరకు ఇచ్చిన పరిస్థితి లేదు. పేరుకు మాత్రం రూ. 576 కోట్లు వచ్చాయి, ఇచ్చినట్లుగానే చేశారు. కాని అవన్నీ అక్కడ ట్రెజరీల్లోనే మూలుగుతున్నాయి. వాటిని ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాల్సిన అవసరమున్నది. అదే విధంగా కరువు పరిస్థితుల వల్ల జరిగిన నష్టం రూ. 3007 కోట్లుగా ప్రకటించి, దానికి కేవలం రూ. 576 కోట్లు మాత్రమే ఇస్తున్నామని చెప్పి అది కూడా ఇవ్వకుండా ట్రెజరీల్లోనే భద్రంగా దాచిపెట్టటం చూసుకొని మురవటానికా? బాధితులను ఆదుకోవటానికి మీరు నిధులు ఎందుకు విడుదల చేయలేదని ఇవ్వాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దానికి సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది.

అదేవిధంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా మన రాష్ట్రంలో వరదలు వచ్చాయి. అది వాస్తవం. అయితే వరదలురాబోతున్నాయని, శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి రిజర్వాయర్‌లోని నీటిని కిందికి వదిలెయ్యకపోతే ప్రమాదమని సిడబ్ల్యుసి వారు 36 గంటల ముందే ఒక బులెటిన్ ద్వారా మెసేజ్ ఇచ్చినా ఏ మాత్రం పట్టించుకోకుండా కళ్లు మూసుకొని ఉండటంవల్ల రిజర్వాయర్ అప్పటికే పూర్తిగా మునిగిపోయి, దాని బ్యాక్‌వాటర్ వల్ల కర్నూలు నగరం పూర్తిగా మునిగిపోయి 90 మంది చనిపోవటం, 50 వేల పశువులు చనిపోవటం, తద్వారా జిల్లాలో మొత్తం రూ. 12,456 కోట్ల మేరకు నష్టం జరిగింది. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని బాధితులకు జరిగిన నష్టాన్ని పూడ్చటంలో కాని, ఆదుకోవటంలోకాని ఇప్పటి వరకు న్యాయం చేయలేదు. అక్కడ ఇల్లు కోల్పోయిన వారికి ఒక్కొక్క ఇంటికి రూ. 68,450 ఇస్తామని చెప్పినప్పటికీ, తాత్కాలిక పరిహారంగా నాలుగు కోట్ల రూపాయలు కూడా ఇచ్చిన పరిస్థితి లేదు. అక్కడ 40 లక్షల టన్నుల పంట నష్టం జరిగిందన్నారు. ఆ రైతుల్ని ఆదుకునే ప్రయత్నం కూడా చేయలేని పరిస్థితిని మనం చూస్తున్నాము.

ఇక ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారానే ధరలు తగ్గుతాయని మీరు చెబుతున్నారు. అది కరెక్ట్ కాదండీ. ఇవ్వాళ పంట ధరలు కూడా తగ్గాయి. రైతులకు ధాన్యం మీద క్వింటాల్‌కు రూ. 400 తగ్గించారు. అదేవిధంగా పప్పు ధాన్యాల మీద క్వింటాల్‌కు రు. 2 వేలు తగ్గింది. వాటి ఫలితంగా బియ్యం, పప్పుల ధరలు తగ్గాయి తప్ప ఇంకొకటి కాదు.

మ.12.50

అదే రకంగా విపరీతంగా వ్యాట్‌ను పెంచారు. ఆర్టీసి చార్జీలు పెంచారు, ఎరువుల ధరలు పెంచారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచడం జరిగింది. ఈ ధరలను అదుపు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయకపోవడం వల్ల, సరైన యంత్రాంగం లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రజలు విపరీతమైన బాధలకు గురవుతున్నారు. కె.జి. బేసిన్ నుంచి మన రాష్ట్రానికి గ్యాస్‌ను అందిస్తామని గవర్నర్‌గారి ప్రసంగంలో

చెప్పారు. గుజరాత్‌లో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా గ్యాస్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే దాని వల్ల ప్రయోజనం చేకూరుతుంది . మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను మనం ఉపయోగించుకోలేకపోతున్నాం గానీ ఎక్కడో వందల కిలోమీటర్ల దూరంలో వున్న గుజరాతు రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రజలకు తక్కువ రేటుకు ఈ గ్యాస్‌ను అందించే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచబ్యాంకుతో మీరు ఒప్పందాలు చేసుకుని కొన్ని అప్పులు తెస్తున్నారు. ఆ ఒప్పందాల మేరకు మీరు నీటి పన్నులు పెంచి, రోడ్ సెస్‌లు పెంచి, మున్సిపాలిటీల మీద పన్నులు వేసి, ఈ రకంగా పన్నుల మీద పన్నులు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేయవద్దని కోరుతున్నాను. చేతివృత్తుల వారి సమస్యలు విపరీతంగా వున్నాయి. పోయినసారి చేతివృత్తుల కార్మికులకు రూ.300 కోట్లు కేటాయించి మీరు మూడు రూపాయలు కూడా ఖర్చు చేయలేదు. మళ్లీ ఇప్పుడు రూ.300 కోట్లు కేటాయిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఏమైనా కూడా మీరు చెప్పడమే తప్ప ఖర్చు చేయడం లేదు, ఖర్చు పెట్టకపోతే ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా ఆగిపోయింది.

మన రాష్ట్రంలో ఇంకొక బాధాకరమైన విషయమేమంటే – అక్కడ గానీ ఇక్కడ గానీ ఒక సమస్యపై ఉద్యమం నడుస్తోంది. దురదృష్టం ఏమంటే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం నడుస్తున్నా గవర్నర్‌గారి ప్రసంగంలో దానిపై ఒక్క మాట కూడ చెప్పకపోవడమన్నది బాధాకరమైన విషయం . మన రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఉద్యమంపై గానీ, జరుగుతున్న నష్టంపై గానీ ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టనుందో, ఏ రకంగా సమస్యను పరిష్కారం చేయాలని ఆలోచిస్తోందనే విషయాన్ని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పాల్సివుండె. ఆ రకంగా చెప్పకపోవడం చాలా బాధాకరమైన విషయం . మీరు మహాత్మాగాంధీగారి కొన్ని సూక్తులను ఇక్కడ ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. మన జాతిపిత మహాత్మాగాంధీ – ఈశ్వరు అల్లా తేరే నామ్ అని అన్నారు, కానీ మనమేమి చేస్తున్నాం? ప్రభుత్వ ఖజానా, ప్రభుత్వ ఆస్తులన్నీ కూడా – మేరే నామ్ – అని చెప్పి పరిపాలనను నడిపిస్తున్నామే తప్ప మరొకటి కాదు. మహాత్మాగాంధీగారు ఏమి ఆశించారో ఒకసారి పరిశీలించండి. మన దేశంలో ఒక మహిళ అర్థరాత్రి ఒంటరిగా వెళ్లినా సురక్షితంగా తిరిగి వచ్చే పరిస్థితి వుండాలని ఆయన ఆశించారు. ఈ దేశంలో వుండే ప్రతి మనిషికి కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట, ఉండడానికి ఇళ్లు, అందరికీ చదువు, ఉపాధి, ఆరోగ్యం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కానీ ఇవన్నీ అందరికీ అందడం లేదు, కొంతమందికే అందుతున్నాయి. ఇలాంటి సమాజం ఉండడానికి వీలులేదన్నారు. గాంధీగారి వారసులమని చెప్పుకునే మీరు ఆయన విధానాలను అవలంబించాలే తప్ప ఆ విధానాలకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించకూడదని చెప్పదలుచుకున్నాం .

SRI SOMARAPU SATYANARAYANA (RAMAGUNDAM): His Excellency, the Governor గారు తన ప్రసంగంలో ఈ ప్రభుత్వం ఇక ముందు చేసే కార్యక్రమాలు, పనితీరు గురించి చాలా బాగా చెప్పారు. దేశం ముందుకు వెళ్లాలన్నా, మన రాష్ట్రం ముందుకు వెళ్లాలన్నా, మన దేశం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి వుంది గనుక వ్యవసాయానికి మన ప్రభుత్వం పెద్ద పీట వేసింది. తక్కువ అయినప్పటికీ, ఈరోజు రూ.15వేల కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయించడం జరిగింది. అంతేగాకుండా సామాజిక సమతుల్యత వుండే మన ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు వెళుతోంది. ఒక్క వ్యవసాయ రంగమే గాకుడా , పారిశ్రామిక రంగం, అలాగే మిగతా రంగాలలో కూడా మన రాష్ట్రం మిగతా రాష్ట్రాల కంటె ముందంజ లో వుంది. వరి ఉత్పత్తిలో ఈనాడు మనం దేశంలోనే మొదటి స్థానానికి వచ్చాం . జిడిపి లో కూడా దేశ సగటు కంటె మనం ముందున్నాం . వ్యవసాయ రంగంలో కూడా సగటు పెరుగుదల కంటే

కూడా రెండు శాతం అధిక స్థాయిలో మనం వున్నాం . ఈ రకంగా అన్ని రంగాలలో మనం ముందుకు పోతున్నాం . కాని ఒకటి మనకు కనబడనిది ఏమంటే – పోయినసారి గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా గురించి చెప్పారు, కానీ ఈసారి గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా గురించి చెప్పబడలేదు. ఇంతకు ముందు మిత్రులు చెప్పారు, బిజెపి ఆధ్వర్యంలో వున్న ఆనాటి యన్‌డిఏ ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీని ఒప్పించి మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసిందన్నారు. చాలా సంతోషం, కానీ ఆనాడు మరి తెలంగాణా రాష్ట్రం ఎందుకు ఇవ్వలేదనే విషయాన్ని మాత్రం మిత్రులు చెప్పలేదు. ఆరోజే తెలంగాణా రాష్ట్రం ఇచ్చివుంటే నేడు ఇన్ని గొడవలు జరిగి వుండేవి కావు, ఇంత నష్టం జరిగి వుండేది కాదు, ఇన్ని ప్రాణాలు పోయివుండేవి కావు. ఆరోజు తెలంగాణా ఎందుకు ఇవ్వలేదు, వారికి అడ్డుపడిన వారెవరనే విషయం చెప్పలేదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీని తప్పుబడుతున్నారు. ఏ రకంగానూ కాంగ్రెస్ పార్టీని తప్పుబట్టే అధికారం వారికి లేదు. ఎందుకంటే వారికి అవకాశం వచ్చినపుడు ఇవ్వకుండా ఈరోజు కాంగ్రెస్ పార్టీని తప్పుబట్టడం సరైనది కాదు. తెలంగాణా రాకుండా ఆనాడు బిజెపి కి అడ్డుపడిన మరొక పార్టీ కూడా ఈనాడు కాంగ్రెస్ పార్టీని తప్పుబడుతోంది ఎందుకు తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయలేదని. వారికి కాంగ్రెస్ పార్టీని తప్పుబట్టే అవకాశం లేనేలేదు. ఎందుకంటే ఏరోజైతే తెలంగాణా రాష్ట్రం ఇవ్వడానికి బిజెపి సిద్ధంగా వుందో, ఆరోజే రాకుండా ఆపిన వాళ్లు – ఈరోజు కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇవ్వలేదని చెప్పడం కరెక్ట్ కాదు. ఇంకొక పార్టీ అయితే మొత్తం అసెంబ్లీ నుంచే వెళ్లిపోయింది. వాళ్లు బయటకుపోయి మిగతా వాళ్లు కూడా రాజీనామా చేయాలంటున్నారు. రాజీనామాలు చేస్తే ఏ రకంగా తెలంగాణా వస్తుందో ఆలోచించకుండా, ఈరోజు అందరూ తెలంగాణాను కోరుకుంటున్నారు కాబట్టి దాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని తమ పలుకుబడిని పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. సభలోనే వుండి తెలంగాణాకు న్యాయం జరిగేలా పోరాటం చేయడానికి బదులుగా బయటకు వెళ్లి మిగతా నాయకులు కూడా రాజీనామా చేయాలని చెప్పడం సరైనది కాదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ సరైన విధానంలోనే పోతోంది. శ్రీకృష్ణ కమిటీని నియమించారు . మీద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేదేమంటే – ఈ కమిటీ పీరియడ్‌ను కొంచెం తగ్గించమని కోరుతున్నాను. ఈరోజు అందరూ తెలంగాణాను కోరుకుంటున్నారు కాబట్టి శ్రీకృష్ణ కమిటీని ఆహ్వానించాలి. ఈరోజు తెలంగాణా గురించి అన్ని విషయాలు చెప్పి, తెలంగాణాకు న్యాయం జరిగేలా చూసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించింది కాబట్టి కాంగ్రెస్ పార్టీని బ్లేమ్ చేయడానికి గానీ, తప్పుబట్టడానికి గానీ ఇతర పార్టీలకు అవకాశం లేదని తెలియజేసుకుంటున్నాను. అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సమతుల్యతతో ముందుకు పోతోందని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది.

రాష్ట్రంలో ఎవ్వరూ కూడా ఆత్మహత్యలు చేసుకోకూడదని ప్రభుత్వం చెబుతోంది. ఎందుకంటే విద్యార్థులను రెచ్చగొడుతూ, విద్యార్థుల ద్వారానే తెలంగాణా రాష్ట్రం ఏర్పడుతుందని కొన్ని పార్టీల వాళ్లు చెబుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే రేపు విద్యార్థులే ఎమ్మెల్యేలు అవుతారని, విద్యార్థులే మంత్రులు, ముఖ్యమంత్రులవుతారని చెబుతూ, విద్యార్థులతోటే ఈ ఉద్యమం నడుస్తోందని, ఈ రకంగా వారిని ప్రలోభపెట్టి, రెచ్చగొడుతూ వారిని ఆత్మహత్యలకు పురిగొల్పే పద్ధతులను మానుకోవాలని కోరుతున్నాను. తెలంగాణాపై కాంగ్రెస్ పార్టీ సరైన నిర్ణయమే తీసుకుంటుందని మేము ఆశిస్తున్నాం . శ్రీకృష్ణ కమిటీకి ఒక నెల రోజుల్లో మొత్తం అప్పీల్స్ సమర్పించాలని అంటున్నారు. ఈ కమిటీకి 8మాసాల సమయం అవసరం లేదు, వీలైనంత త్వరగా రిపోర్టు ఇచ్చేలా చూడాలి. తెలంగాణాలో గొడవలు జరుగుతున్నాయి కాబట్టి వీలైనంత త్వరగా వాటికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం కాంగ్రెస్‌పార్టీకి వుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాకు న్యాయం చేస్తుందని ఆశిస్తూ, రాష్ట్రం ముందుకెళ్లడానికి ఈ

ప్రభుత్వం సరైన విధంగా నడుస్తోందని గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Reply by the Hon'ble Chief Minister for discussion on Motion of Thanks to the Governor's Address.

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

డాక్టర్ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ నెల 15 వ తారీఖున ఉభయ సభలనుద్దేశించి గవర్నర్‌గారు ప్రసంగించారు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సోదరులు మర్రి శశిధర్ రెడ్డిగారు ప్రతిపాదించగా, శైలజానాథ్‌గారు బలపరిచారు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద పెద్దలు జయప్రకాశ్ నారాయణగారు, ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడుగారు, పెద్దలు చిరంజీవిగారు, మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీగారు, మల్లేష్‌గారు, కిషన్‌రెడ్డిగారు, జూలకంటి రంగారెడ్డిగారు, సత్యనారాయణగారు ఈవిధంగా పదిమంది ఇప్పటివరకు మాట్లాడారు.

మ.1.00

ఈ నెల 20వ తేదిన 2010-11 బడ్జెట్ ప్రవేశపెట్టాము. కాబట్టి ఇంకా మాట్లాడవలసిన వారు ఎవరైనా ఉంటే బడ్జెట్‌లో తాము వారికి అవకాశం ఇస్తే వారి ఆలోచనలు కూడా వినడానికి అవకాశం కలుగుతుంది. మాట్లాడిన పెద్దలందరికి నా కృతజ్ఞతాపూర్వక వందనాలు అర్పిస్తున్నాను. ప్రతిపక్షంలో ఉన్నటు వంటి వారు కొన్ని సూచనలు చేయడం పరిపాటి. ఆ సూచనలను కూడా సద్విమర్శలగానో, సూచనలగానో తీసుకుంటాము తప్ప మరొకరకంగా చెప్పి వారి సలహాలు వినవలసిన అవసరం ఏమిటనే భావన నాది కాదని మనవి చేస్తున్నాను. ఇదివరలో నేను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసే అవకాశం రాలేదు. కాబట్టి తొలిసారిగా, ముఖ్యమంత్రిగా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో చర్చ జరిగితే, ఆ చర్చకు సమాధానం చెప్పే అవకాశం నాకు కలిగింది. ఐదు గంటల పదిహేను నిమిషాలు గౌరవ సభ్యులు మాట్లాడారు. అనేకమైన విషయాలు ప్రస్తావన చేశారు.

గవర్నర్‌గారు మనకు ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో ఇక్కడ వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి దేశ స్థాయిలో కూడా మంచి పొజిషన్సు నిర్వహించి, నీతి నిజాయితీలతో మంచి ప్రాక్టికల్ కార్యక్రమాలు చేపట్టేవారుగా పేరు తెచ్చుకున్నారు. మన రాష్ట్రానికి గవర్నర్‌గా రాబోయేముందు ఛత్తీస్‌ఘడ్ లాంటి అత్యంత క్లిష్టపరిస్థితులున్న రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేసి వచ్చారు. వారు మన రాష్ట్రంలోని పరిస్థితులు, మంచిచెడ్డలు, నాయకుల, రాజకీయ పార్టీల ఆలోచనలన్నీ కూడా క్షుణ్ణంగా తెలిసిన వారు కాబట్టి వారికి ఉన్న అనుభవంతో, పెద్దవారుగా, మనందరికీ మార్గదర్శకులుగా, ఇక్కడ ప్రభుత్వానికి తోడుగా ఉండి నడిపిస్తారని నేను సంపూర్ణమైన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను.

అధ్యక్షా, కొన్ని మాటలు బడ్జెట్‌కు రిప్లై చెప్పేటప్పుడు మరల ప్రస్థావన చేయడానికి రిపిటీషన్ అవుతుంది. కాబట్టి సాధ్యమైనంతవరకు రిపిటీషన్‌కు అవకాశం లేకుండా క్లుప్తంగా విషయాలు మనవి చేయాలని అనుకుంటున్నాను. 2004లో ఈ ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. 2004 నుండి 2008వరకు కూడా దేశంలో సగటు అభివృద్ధి 8.93 శాతం అయితే మన రాష్ట్రంలో మనందరం కలిసి చేసిన కృషి ఫలితంగా 10.7 శాతం అభివృద్ధిని సాధించాము. ఈ రాష్ట్రంలో అభివృద్ధి సూచిక దేశ స్థాయికంటే ఎక్కువ ఉంది. ఇంతకుముందు జాతీయ సగటు ఆదాయం కంటే కంటే మన రాష్ట్ర ఆదాయం కొంచెం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ వారు ప్రయత్నాలు చేయలేదని అనడం లేదు. ఆ విధంగా మన రాష్ట్ర ఆదాయాన్ని సమకూర్చుకోగలగడం రాష్ట్రం గర్వించదగ్గ విషయంగా మనవి చేస్తున్నాను.

ఇటీవల కాలంలో శాసనసభలో కాని బయట కాని నిత్య జీవిత అవసర వస్తువుల ధరల పెరుగుదల గురించి వినపడుతుంది. బియ్యం ధర కేజి రూ.40లకు అమ్ముతుందనే ప్రస్థావన చేశారు. ప్రిఫర్డ్ వెరైటీ ఎక్కడైనా అమ్ముతున్నారేమో నాకు తెలియదు. ధరల పెరుగుదల మన రాష్ట్రంలో కూడా చవి చూశామని నేను కూడా అంగీకరిస్తున్నాను. మన పొరుగు రాష్ట్రాలలో ధరల పెరుగుదల లేకుండా, మన ఒక్క రాష్ట్రంలోనే ఉంటే ధరల పెరుగుదలకు బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలి. అప్పుడు ప్రజలకు సంజాయిషీ చెప్పవలసిన అవసరం ఉంది. కొన్ని సందర్భాలలో ధరల పెరుగుదలను అరికట్టడానికి చేసే ప్రయత్నంలో భాగంగా రైతులకు గిట్టుబాటుధర వచ్చేట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ఇది రెండువైపులా చూడాలి. నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఇటీవల కొంత కాలం వరకు ఉల్లిపాయల ధర బాగా పెరిగింది. ప్రతి గృహిణి శపించేవారు. ఇదివరకు ఉల్లిపాయలను కత్తిపీటతో కోస్తుంటే కళ్లకు నీళ్లు వచ్చేవి. కాని ఇప్పుడు ఉల్లిపాయలను చూస్తుంటేనే కళ్లకు నీళ్లు వస్తున్నాయని గృహిణులు అంటున్నారు. ధరలు పెరిగాయని ప్రతిచోటా విన్నాము. కర్నూలు జిల్లాలో ఉల్లి పంట రాగానే కొన్ని సందర్భాలలో కిలో రూ.1.50 పైసలకు పడిపోయింది. రైతులు గగ్గోలు పెట్టడం మనం చాలాచోట్ల విన్నాము. ఇక్కడ కూడా ఆ విషయం గురించి మాట్లాడారు. అదేవిధంగా టమాట కిలో రూ.20లకు మార్కెట్‌లో అమ్ముతుంది. మదనపల్లిలాంటి పంట ఎక్కువగా ఉన్న చోట్ల లారీలకు లారీల టమాటలను రోడ్డు మీద కుమ్మరించి పోయారు. వాటిని చెట్టునుండి కోయిస్తే అయ్యే కూలి కూడా రావడం లేదని రైతులు నిస్సహాయంగా మాట్లాడిన రోజులున్నాయి. పరిస్థితి ఆ విధంగా ఉన్నప్పుడు ఆ పంటలను వేయడానికి ఎవరూ సాహసం చేయరు. అందుకోసం రైతులను దృష్టిలో పెట్టుకుని ఉల్లిపాయలకు కేజికి రూ.4లు ఇచ్చి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకువచ్చి ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ కలుపుకొని రూ.7లు అమ్మడం ద్వారా రైతులకు కొంత ఊరట కలుగుతుంది. ఆ విధంగా చేస్తే ధరను అదుపులో ఉంచడానికి, వినియోగదారునికి అందుబాటులో ఉంచడానికి అవకాశం కలుగుతుంది. అప్పుడు రైతు నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా పంట వేసే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే మిగిలిన టమాటా మొదలైన వాటికి కూడా చేయాలి.

మన రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు ఉంది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో మొదటి నుండి పేరుబడ్డ రాష్ట్రం మనది. చిరకాలంగా పొరుగు రాష్ట్రాలకు ఆహారధాన్యాలు ఎగుమతి చేసి ఆదుకుంటున్న రాష్ట్రం . ఎప్పుడూ మిగులు రాష్ట్రంగా పేరు ఉంది. ఇటీవల కొన్ని వెరైటీల బియ్యం ధరలు పొరుగు రాష్ట్రాలలో, మన రాష్ట్రంలో కూడా పెరిగాయి. బిపిటి బియ్యం చాలా సన్నగా ఉంటాయి. వాటిని ఇదివరకు సంపన్న వర్గాల వారు, కొన్ని కొన్ని ఫంక్షన్సులో వాడేవారు. కాని ఈ మధ్యకాలంలో ప్రతి మధ్యతరగతి కుటుంబం వాటిని వాడడం

జరుగుతుంది. దేశంలో వాటి ఉత్పత్తి లిమిటెడ్‌గా ఉంది. కన్‌జమ్షన్ ఎక్కువ అయింది. అందువల్ల అటువంటి ప్రత్యేక వెరైటీలకు ఒకేసారి రెక్కలు వచ్చినట్లుగా ధరలు ఆకాశాన్ని అంటిన మాట వాస్తవమే.

డా.నాగం జనార్ధన్ రెడ్డిః ఈ రెండు సంవత్సరాల నుండేనా సర్?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః నాగం జనార్ధన్ రెడ్డిగారు ప్లీజ్ టేక్ యువర్ సీట్.

డా. కె. రోశయ్యః అధ్యక్షా, జనార్ధన్ రెడ్డిగారు మామూలుగా మాట్లాడుతుంటే నాకు 1952లో పార్లమెంట్‌లో జరిగిన సంఘటన ఒకటి గుర్తుకు వస్తుంది.

మ 1.10

1952లో పార్లమెంటుకు ఎన్నికలు అయిన తరువాత భారత తొలి ప్రధానిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వున్నారు.

( అది కౌన్సిల్‌లోనా, అసెంబ్లీలోనా అని అంటూ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎ. రేవంత రెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : పార్లమెంటు మై డియర్.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, అప్పటికి రేవంత్ రెడ్డి గారు ఇంకా పుట్టి వుండరు, అందువల్ల ఆయనకు పార్లమెంటు సంగతి తెలియదు. పార్లమెంటులో ఒకానొక సందర్భములో ధరల పెరుగుదల గురించి గుల్జార్ నందా గారు మాట్లాడుతూ వుంటే పిలుమోడీ అని మన జనార్ధన రెడ్డి గారి కంటే కొంచెం లావుగా వుంటారు. వారు లేచి ఏమన్నారంటే అసలు ఈ దేశంలో ధరలు పెరిగి మనుషులు ఎట్లా వున్నారంటే నందాను చూస్తే అర్థమవుతుందని అన్నారు. సభ అంతా కూడా గొల్లుమన్నారు. మహావీర్ త్యాగి అని ఇంకొక ఆయన వున్నారు. ఆయన మామూలుగా కొంచెం పొట్టిగా వుండేవారు. చాలా చతురుగా వారు మాట్లాడేవారు. వారు లేచి ఏమన్నారంటే పండిట్‌జీ, అసలు నందా అంత సన్నగా అవడానికి కారణం ఏమిటో తెలుసా పిలుమోడీని చూడండి, 5గురు మనుషులంత వున్నాడు, అందుకనే అట్లా అయిపోయాడు.

( సభలో నవ్వులు )

కనుక ధరల పెరుగుదల సీరియస్‌గా తీసుకొని మాట్లాడుకుందాము, మధ్యలో డిస్టర్బ్ చేయకండి.

( అంతరాయం )

MR. SPEAKER : After he finishes, I will give you an opportunity.

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, సన్న వెరైటీ బియ్యం ధర పెరిగితే ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకొని.......

( నా పేరు తీసుకున్నారని అంటూ డా.యన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

అధ్యక్షా, మీరు మాట్లాడితే మీ పేరు తీసుకోక ఇంకొక పేరు తీసుకుంటానా? కాదండీ. మీరు అడ్డగించి మీరు మాట్లాడితే మీ పేరు తీసుకోక చంద్రబాబు నాయుడు గారిని అంటానా, ఎట్లా అంటాను? మిమ్ములనే అంటాను. జనార్ధన రెడ్డి గారూ, దయచేసి ప్రతిరోజూ ఒక గంట తీసుకుంటున్నావు, ఈ రోజైనా నన్ను జవాబు చెప్పనివ్వు. మామూలుగా ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకొని కొంచెం అదుపులో తెచ్చే దానికి ప్రయత్నం చేసిన మాట గుర్తు చేస్తున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, ధరలు పెరిగినప్పుడు ప్రత్యేకమైన కౌంటర్‌లు ఓపెన్ చేసి ఆ పర్టిక్యులర్ వెరైటీని మన సెక్రటేరియట్‌లో కొంత కాలం సరఫరా చేసి తగ్గించే దానికి ప్రయత్నం చేశాము. అయితే ఈ రాష్ట్రం నుండి ఆ పర్టిక్యులర్ వెరైటీని ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా కొన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా ధాన్యం బస్తా ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్‌తో కాదు. మార్కెట్‌లో 1600 వరకూ వెళ్లిన ధాన్యం మరలా క్రమక్రమంగా తగ్గి 1050 రూపాయలకు వచ్చింది. ధాన్యం అంటే బియ్యం కాదు.

( అంతరాయం )

అధ్యక్షా, నరేంద్ర కుమార్ గారు చెప్పినటువంటి మాట ఎగ్జాక్ట్‌గా నేను చెప్పబోతున్నాను. రైతులు వచ్చి ఏమన్నారంటే ఏమి రోశయ్య గారూ, ఇదేం అన్యాయం? మేము ఈ సన్న రకాలు పండించాలంటే ఒక్కొక్క ఎకరానికి ఈల్డ్ చాలా తక్కువగా వస్తుంది. పెస్ట్ కూడా ఎటాక్ అవుతుంది. చాలా కష్టపడినా పంట దిగుబడి చాలా తక్కువగా వుంటుంది. దీనికి నాలుగు రూపాయలు అదనంగా వస్తే మీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మాకు మార్కెట్‌లో ధర లేకుండా పోతుందని రైతులు అంటున్నారు. కనుక ఈ రెండింటినీ సమన్వయం చేసే దానికి రైతుకు అన్యాయం జరగకూడదు, రైతుకు న్యాయం జరగాలి, రైతుకు ప్రోత్సాహం ఇవ్వాలి, రైతుకు వ్యవసాయానికి అదనపు తోడ్పాటునివ్వాలి, నీరు ఇవ్వాలి, పెట్టుబడి ఇవ్వాలి, ఎరువులు ఇవ్వాలి, సముచితమైనటువంటి ధర కూడా ఇవ్వాలి. But at the same time, అటు మార్కెట్‌లో కూడా ధరలు కంట్రోలు చేయవలసిన అవసరం వుంది. అందువల్లనే ఈ రాష్ట్రంలో అవసరమైనప్పుడు Market Intervention Scheme పెట్టాము. ఆయిల్ ధరలు పెరిగాయి, కంది పప్పు ధర పెరిగింది. ధరలు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మొన్న ఎవరో అంటున్నారు ఇంకా కందిపప్పు ధర కిలో 90 రూపాయలు, వంద రూపాయలు వుందని. కిలో కంది పప్పు ఎంతకు తెప్పిస్తున్నారని నేను ఆరోజు ఇంటికి వెళ్లి అడిగాను. నాకు ఇంటిలో చెప్పిన సమాచారం కిలో కంది పప్పు 60 రూపాయలకు తెస్తున్నామని అన్నారు.

( అంతరాయం )

ముఖ్యమంత్రి గారికి ఒక రేటు, జనార్ధన రెడ్డి గారికి ఒక రేటు వుండదండీ, బజారులో వున్న ధర చెప్పాను. ఈ ధరల పెరుగుదల అరికట్టే ప్రయత్నం చేస్తూ కూడా సామాన్య ప్రజలకు తక్కువకే ఇస్తున్నాము.

( అంతరాయం )

నేను కాదని అనడం లేదు. అది కూడా నేషనల్ వైడ్‌గా వున్న మార్కెట్‌లో విపరీతంగా ధరలు పెరిగితే మనమంతా అడ్వాన్స్‌గా బుక్ చేసుకోవడంతో కొంత కిందికి వుండి అరకిలో అయినా ఇవ్వగలుగుతున్నాము. మన రాష్ట్రంలో పండే పంట అయితే వేరు. సరిహద్దుల్లో చట్టం వున్నా లేకపోయినా అరికట్టవచ్చు. కానీ తరువాత కూడా దేశం మొత్తం మీద కూడా కందిపప్పు మహారాష్ట్ర నుండి వస్తుంది. అక్కడ కూడా పంట తగ్గింది, ధరలు పెరిగాయి. అలాగే ఇది ధరల పెరుగుదల అరికట్టే దానికే కాకుండా మన రాష్ట్రంలో సామాన్య ప్రజానీకాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం అనేకమైన చర్యలు తీసుకుంటుంది ధరలు పెరిగిన కాలంలోనే కాదు, మనం నిత్యం అమలు చేస్తున్నటువంటి సౌకర్యాలు వున్నాయి.

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

మనం నిత్యం అమలుచేస్తున్న కార్యక్రమాలు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం. గత 5 సంవత్సరాలుగా గానీ, 2009 ఎన్నికలలో ఎన్నికైన తరువాత గానీ కుటుంబానికి కేజీ రెండు రూపాయల చొప్పున 20 కేజీల బియ్యం
ఇస్తున్నాము.

( అంతరాయం )

MR. DEPUTY SPEAKER : Please sit down. When the Leader of the House is speaking, you should not disturb him.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, పెన్షన్స్‌కు సంబంధించి 2004 మధ్య వరకు కూడా ఈ రాష్ట్రంలో అన్ని రకాల పెన్షన్స్ కలిపి 18 లక్షలు వుంది. వాటిలో కొంత కాలం 50 రూపాయలు వుండేది, కొద్ది కాలం 75 రూపాయలు వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవాళ 74 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నాము అన్ని రకాలూ కలిపి. అంతే కాకుండా 200 రూపాయలు ఇస్తున్నాము. ఇదెవరినీ నేను తప్పు పట్టడానికి కాదు. అంతకు ముందు 2004 కు ముందు, జనార్ధన రెడ్డి గారూ, మీరు కూడా కొంచెం గుర్తు తెచ్చుకోండి. పెన్షన్‌లు ఎప్పుడు ఇచ్చేవారు, ఏ నెలకు ఆ నెల వెళ్లేదా? చెప్పండి. 5 నెలలకో, 4 నెలలకో వెళ్లినప్పుడు ఇచ్చే వారు. ఇవాళ 200 రూపాయలు ప్రభుత్వ ఉద్యోగికి ఎలా అయితే జీతం వస్తుందో, ఆ రకంగా బట్వాడా చేస్తున్నాము. మనిషికి .........

( అంతరాయం )

MR. DEPUTY SPEAKER : Please sit down. Don't disturb him. ఒక్క నిమిషం వుండండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : స్పీకర్ గారూ, ముఖ్యమంత్రి గారు 2004కు ముందు, తరువాత కంపేర్ చేస్తున్నారు. నేను అడిగేది 2004 నుండి 2009 వరకు, 2009 తరువాత కంపేర్ చెయ్యండి. నేను చాలావరకూ ఈ 5 సంవత్సరాలలో ఏ విధంగా ఆర్థిక వ్యవస్థ గానీ, ధరల పెరుగుదల గానీ, మొత్తం ఈ ప్రాజెక్టుల నిలుపుదల గురించి చెప్పాము. వాటన్నింటికీ ఆన్సర్ చెప్పండి. ఏదో మీరు తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు, ఇది కరెక్ట్ కాదు. ఈరోజు ముఖ్యమంత్రి గారిని ఒక్కటే నేను అడుగుతున్నాను. మనం 2004కు ముందు ఏది వుందో, తరువాత ఎట్లా వుందో మీరు వైట్ పేపర్ పబ్లిసైజ్ చేయండి, మేము అన్ని విషయాలను డిస్కస్ చేస్తాము. సంక్షేమం గానీ, ఫైనాన్స్ గానీ, ప్రాజెక్టులు గానీ అన్ని విషయాలను డిస్కస్ చేద్దాము. మీరు గొప్పగా చెప్పుకుంటున్నారు. 2004 కంటే ముందు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రపంచంలో బూమ్ వచ్చిన దాని వల్ల ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండముగా వచ్చిన దాని వల్ల బ్రహ్మాండముగా, గొప్పగా చెప్పుకుంటున్నారు, ఇప్పుడు చతికల పడ్డారు. దానికి సమాధానం చెప్పమంటే మాత్రం చెప్పకుండా ఎప్పుడో చేశామని చెప్పుకుంటున్నారు. ఈ రోజు చెయ్యవలసింది ఇప్పుడేమి జరిగిందో, ఎలా జరిగించారో చెప్పండి. బకాయిలు ఎంత వున్నాయో చెప్పండి. పెన్షన్‌ల గురించి ఆ రోజు మీరు మాట్లాడారు. 5 ఏళ్లు మాట్లాడారు, రెండో ఐదేళ్లు కూడా మీరు మాట్లాడలేరు. ఈ రోజు మీ పర్‌ఫార్మెన్స్ గురించి మీరు మాట్లాడాలి. ఆ రోజు ఎవరైనా చనిపోతే పెన్షన్‌లు ఇస్తున్నారా అని మీరు మాట్లాడారు. ఈ రోజు పెన్షన్‌లు ఎవరైనా చనిపోయినా ఇచ్చే పరిస్థితిలో మీరు లేరు. ఎంత బకాయిలు వున్నాయో మధ్యాహ్న భోజనం సరిగా పెట్టకుండా పిల్లల కడుపుకొట్టే పరిస్థితి వచ్చింది, రోశయ్య గారూ ఇవన్నీ ఆలోచించండి. దయచేసి వాస్తవాలు చెప్పండి, రియాల్టీ వినండి.

( అంతరాయం )

మ.1.20

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు ప్రారంభించి 10 నిమిషాలు కూడా కాలేదు. Let him continue please.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, వారు మాట్లాడినప్పుడు అడ్డం రావడానికి గానీ లేదా వారికి సమయం వృ ధా చేయడానికి గానీ నేను ప్రయత్నం చేయలేదు. నేను చంద్రబాబు నాయుడు గారితో సహా ప్రతి ఒక్కరికి (సభ్యులకి) మనవి చేసేది ఏమిటంటే నేను స్థూలంగా జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేను మాట్లాడిన తరువాత స్పెసిఫిక్‌గా ఏమన్నా ఉంటే చెప్పండి. నేను జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. లేదా నా దగ్గర రెడీమేడ్‌గా సమాచారం లేకపోతే తెలుసుకుని చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

ఇందాక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అన్న మాటను విస్మరించి ముందుకు వెళ్లడం న్యాయం కాదు. వారేమన్నారంటే "2004 వరకు లెక్క చెప్పారు, 2009 వరకు లెక్క చెప్పారు, ఇప్పుడు ఏమి చేసారో చెప్పండి" అన్నారు. జనాభాలో వృద్ధుల సంఖ్య 365 రోజులూ పెరుగుతూనే పోతుందా? ఒక పద్ధతిలో ఉంటుంది. ఇవాళ శాచ్యురేషన్ కాన్సెప్ట్‌తో పేద వారికి పెన్షన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కార్డుల వెరిఫికేషన్, పెన్షన్ల వెరిఫికేషన్ జరిగినా మరొకటి జరిగినా, ఒక్కటే, ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో చేసిన ఆలోచన, అనర్హులైన వారు పేదవారి పేరుతో దోపిడీ చేయకూడదు. ఆ దోపిడీని అరికట్టాలి. అక్కడక్కడ సంఘటనలు ఉన్నాయి. మీ కాలంలో గానీ, మా కాలంలో గానీ ప్రభుత్వంలో ఎక్కడైనా సరే.....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయచేసి వినండి. ముఖ్యమంత్రి గారు పూర్తి చేసిన తరువాత మీ తరఫున ఏమన్నా ఉంటే మాట్లాడండి.

డా.కె.రోశయ్య : సార్, కిషన్‌రెడ్డి గారు మాట్లాడినట్లుగా నేను గట్టిగా మాట్లాడితే మీరు తిరుగుబాటు చేయాలి. నేనేమీ మాట్లాడకుండా ఉన్న పరిస్థితులు మాట్లాడుతున్నాను. కనుక దయచేసి ఓపికగా వినమని మరొక్కసారి మనవి చేస్తున్నాను. రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రోగ్రామ్ క్రింద ఇవాళ రాష్ట్రంలో ఒక ఉన్నతమైన రీతిలో జీవిత భీమాలాగే ఆరోగ్యభీమా పథకం అమలు జరుగుతున్నది. ఈ పథకాన్ని ఎవర్ని ఉద్దేశించి ప్రారంభించాం? బియ్యం కిలో రెండు రూపాయలకి ఇవ్వడంలో గానీ, పెన్షన్లు ఇవ్వడంలో గానీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ గానీ, లేదా కోపెన్షన్ అభయహస్తం పేరుతో గానీ, NREGS పేరుతో గానీ ఇవన్నీ కూడా అల్టిమేట్‌గా గోల్ ఒక్కటే. కొంత ఉద్ధరణ జరగాలి. కేవలం ఒక్క స్కీము ద్వారా మాత్రమే కాదు, అనేక స్కీముల ద్వారా పేదవారుగా ఉండి సమాజంలో ఇబ్బందుల పాలవుతున్న వారిని ఆదుకొనడానికి ఒకరి చేయి కాదు, నాలుగు చేతులు ఇచ్చి సహాయం చేసే ఉద్దేశంతో, ఇటీవల వెరిఫికేషన్ జరుగుతుంటే దానిమీద కొంత ఆందోళన, అలజడి కనపడుతున్నది. ఒకటికి నాలుగు సార్లు చెబుతున్నాను. The Government's intention is very, very clear. No ambiguity. ఏ పేదవాడికి కూడా కార్డును తొలగించకూడదు. కానీ పేదవారి పేరుతో కట్టలు, కట్టలు కార్డులు డీలర్ల దగ్గర ఉన్నా....

(ఆ కార్డులన్నీ ఎవరిచ్చారు అని టిడిపి పక్షం నుంచి అన్నారు)

MR. DEPUTY SPEAKER: I request the Hon'ble Members once again to please allow him to complete his speech.

(Interruptions)

డా.కె.రోశయ్య : డేట్ ఆఫ్ ఇస్యూ మేము చూడటం లేదు. మేము ఇచ్చినవే పొరపాటున ఇచ్చాము. సరిదిద్దడం తప్పంటారా? తప్పు తప్పే. కనుక అధ్యక్షా,

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER: This is not correct. Let him complete. పాయింట్లు ఏమన్నా ఉంటే మీరొక్కసారి నోట్ చేసుకోండి. మరొకసారి మీకు అవకాశం దొరుకుతుంది. ముఖ్యమంత్రి గారిని పూర్తి చేయనివ్వండి.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు ఆ గంట సమయం కూడా ప్రశాంతంగా వినడానికి వారందరూ అంగీకరిస్తారని అనుకున్నాను. నేను కూడా నాలుగు మాటలు, actual facts చెబుతున్నాను తప్ప నేను ఎవర్నో పరోక్షంగా విమర్శించాలని కానీ, బురద జల్లాలనే ప్రయత్నంలో లేను, ఇది ఆ బాధ్యత కాదు. నేను నా బాధ్యతా నిర్వహణలో మీ సూచనల్లో ఆలోచించవలసిన సూచనలు ఆలోచిస్తూ మీకు సమాచారం ఏదైతే అందివ్వాలో ఆ సమాచారాన్ని అందివ్వాలని మాత్రమే ప్రయత్నం చేస్తున్నాను. మనం

NREGS ప్రోగ్రామ్ పెట్టాము. దేశమంతటా ఉన్న ప్రోగ్రామ్. అందరికీ తెలిసిన వాస్తవం. ఈ రాష్ట్రం ఆ స్కీమును వాడుకున్నంత మాగ్జిమమ్......

డా.నాగం జనార్ధన్‌రెడ్డి (మైక్ లేకుండా) : దోపిడీ చేసినంత ....

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

MR. DEPUTY SPEAKER: Janardhan Reddy garu, repeatedly you are doing this. This is not correct. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు మీరు పదే పదే ఇట్లా అడ్డుపడటం కరెక్ట్ కాదు. It is not correct. Please do not interrupt him like that. Please do not interrupt like that. ముఖ్యమంత్రి గారూ...

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను జనార్ధన్‌రెడ్డి గారికి గౌరవపురస్కారంగా మనవి చేస్తున్నాను. దయచేసి సభను సభగా నడవనీయండి. ప్రతి రోజూ ఒక గంట సభలో సమయం మీరే తీసుకొంటారు. ఇంకెవ్వరినీ మాట్లాడనివ్వరు. మీ వాళ్లను మాట్లాడనీయరు, ఇంకొకళ్లను మాట్లాడనివ్వరు. నేను జవాబు చెప్పవలసిన బాధ్యత ఉండి జవాబు చెబుతుంటే దీనికి కూడా అడ్డమేనా? చంద్రబాబునాయుడు గారు అడిగారు, ఇంటర్‌వీన్ కావడానికి ఆయనకు రైట్ ఉన్నది. నేను కూర్చున్నాను. మాట్లాడితే మీరు లేస్తుంటే ఎట్లా? మీకా రైట్ లేదు, ఎప్పుడైనా ప్రతిపక్ష నాయకులు అయితే అలాంటి రైట్ వస్తుంది. కూర్చోండి.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి (మైక్ లేకుండా) : నేను సభ్యుణ్ణి కాదా? మాట్లాడే హక్కు లేదా?

డా.కె.రోశయ్య : ఏమిటీ, మంత్రివా? మంత్రివి ఇంకేమవుతావు. ఆ అవకాశం ఎప్పుడో పోయింది.

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: I think we will take in a lighter way. ముఖ్యమంత్రి గారిని మాట్లాడనివ్వండి.

డా.కె.రోశయ్య : బాబు గారూ మీరు కొంచెం అడ్వయిజ్ చేయండి. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను తప్ప నేనెవర్నీ ఏమనడం లేదు.

(ఆ సమయంలో డా.నాగం జనార్ధన్‌రెడ్డి సభ నుంచి బయటకు వెళ్లి పోయారు)

MR.DEPUTY SPEAKER : Janardhan Reddy garu will take a recess for some time.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, సభలో కూడా ఒకరిద్దరు అన్నట్టుగా విన్నాను. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ మీద బాగా ఆదాయం పెంచుకుంటున్నారు, అందువలన అందర్నీ తాగమంటున్నారు, వీళ్లేదో తాగుడు ఉద్యమం పెట్టారు అని చాలా మాట్లాడారు. అందరూ వాస్తవాన్నే మాట్లాడుకోవాలి. ఇదొక దురలవాటు. నేనెప్పుడూ గ్లాసు

కూడా పట్టుకున్న వాణ్ణి కాదు. మా మిత్రులెవరన్నా వాడిన గ్లాసు ఉంటే డెటాల్ వేసి కడుక్కొంటే తప్ప నేను మంచి నీళ్లు కూడా తాగలేను. అది నా వ్యక్తిగతమైన ప్రవృత్తి. నాకెవరైనా హితబోధ చేసినా, రోశయ్యా నువ్వు కూడా నేర్చుకోవాలి కంపెనీ కోసం అని చెప్పినా నా వల్ల కావడం లేదు. నేను నేర్చుకునే వయస్సు కూడా కాదు. సార్, దానికి అలవాటు పడిన వాళ్లను మాన్పించటం ఎవరి వల్లా కావడం లేదు. నేను, " ఆదాయం పెంచుకుంటున్నారు" అనే మాట మీద నేను కొంత ఎక్సర్‌సైజ్ చేసాను.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : This is not correct. మీరంతా ఓపికతో వినాలి. విన్న తరువాత మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. Please don't interrupt like that.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను ఊరికే ఉదాహరణగా మనవి చేస్తున్నాను. 2002-03 లో మొత్తం రాష్ట్రం యొక్క ఆదాయం రూ.23003 కోట్లు. దానిలో ఎక్సైజ్ వల్ల రూ.1856 కోట్లు వచ్చింది. అంటే మొత్తం ఆదాయంలో 8.07 శాతం వచ్చింది.

మ.1.30

అధ్యక్షా, 2005-2006 లో రూ. 34 వేల 851 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ ఆదాయం అయితే, ఎక్సైజ్ వల్ల రూ. 2684 కోట్లు వచ్చింది. పర్సెంటేజీ సైజ్‌గా 7.70 శాతంగా వుంది. 2006-2007 లో రూ. 45 వేల 146 కోట్లు మొత్తం రెవిన్యూ అయితే, ఎక్సైజ్ వల్ల రూ. 3437 కోట్లు వచ్చింది. ఇది 7.61 శాతం. 2007-2008 లో రూ. 56 వేల 126 కోట్లు అయితే, ఎక్సైజ్ ఆదాయం రూ. 4041 కోట్లు. అంటే 7.2 శాతం. అధ్యక్షా, యావరేజ్ చూస్తే 8 శాతం వరకు ఒకసారి వెళ్లింది. అట్లాగే 7 నుంచి 8 మధ్య నడుస్తూ వుంది. కనుక, ఆనాటికీ, ఈనాటికీ సంఖ్య పెరిగింది, జనాభా పెరిగింది. కనుక ప్రపోర్షనేట్‌గా పెరిగిందే తప్ప, ఎక్సైజ్ ఆదాయం పెంచుకునేదానికి మేమేదో చేస్తున్నామని, ఎక్సైజ్ ఆదాయం పెంచుకుని అది చేస్తున్నామనే మాట కరెక్టు కాదు అధ్యక్షా.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : సార్, ఊళ్లలో బార్లు-బీర్లు వున్నాయి గాని, మంచి నీళ్లు లేవు. ప్రతి ఊరికీ బెల్టు షాపుంది. దోపిడీ చేస్తున్నారు సార్.. (మైకు లేకుండా)

MR. DEPUTY SPEAKER: Let us give some time to the Chief Minister to reply. Please don’t interrupt like that.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉపసభాపతిని కోరసాగారు)

డా. కె. రోశయ్య : తరువాత మాట్లాడండి. ఆల్‌రైట్..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి కంపారిజన్ కరెక్టు కాదు. ఏదైతే ఆదాయం పెరిగిందో, దాంతో ఎక్సైజ్ ఆదాయాన్ని కంపేర్ చేస్తున్నారు. అది కరెక్టు కాదు, మంచిది కూడా కాదు. మనమేం చెబుతున్నామంటే – బాగా సంపాదించండి, త్రాగండి అనే పరిస్థితిలోకి మీరు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఆదాయం పెరిగింది గాని, పెరిగిన ఆదాయం డబ్బులున్న వాళ్లకే పెరిగింది. ఎవరైతే రిచ్ పీపుల్ వున్నారో వాళ్లందరికీ ఆదాయాలు పెరిగాయి. ఈ రోజు లిక్కర్ త్రాగేది మ్యాగ్జిమం పేదవాళ్లు తాగుతున్నారు. శారీరకంగా కష్టాలు మరిచిపోవాలని తాగుతున్నారు. ఈ రోజు ఆ కుటుంబాలన్నీ ఆర్థికంగా చితికిపోతున్నాయి, అనారోగ్యం పాలవుతున్నారు. 2004 లో దశల వారీగా మద్యపాన నిషేధం పెడతామని మీరే చెప్పారు. ఆ విషయాన్ని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పి ఎన్నికలకు వెళ్లారు. నేను మిమ్మల్ని కోరేదేమంటే – ఈ సంవత్సరం మీ ఆదాయంలో ఒక్క ఎక్సైజ్ ఆదాయమే రూ. 11,700 కోట్లు. అంటే రూ. 11,700 కోట్ల నుంచి, 2010-2011 నాటికి రూ. 15,000 కోట్లకు తీసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి గారూ.. మనందరికీ ఒక బాధ్యత వుంది. సమాజం పట్ల కనీసం కనికరమైనా వుండాలి. పేద వాళ్ల జీవితాలు పూర్తిగా నాశనమైపోతున్నాయి, చాలా కష్టాల్లో వున్నారు. సామాజిక బాధ్యతతో ఒక బాధ్యత తీసుకుని మాట్లాడండి. మీరేదో జస్టిఫై చేసుకోవడానికి ప్రయత్నం చేయొద్దండీ. మనమే జస్టిఫై చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే, ఒకసారి ఆడవాళ్లు తిరుగుబాటు చేసే పరిస్థితికి వస్తారు. ఆ పరిస్థితి దయచేసి తేవద్దండీ.

మీరు కూడా ఒక ముఖ్యమంత్రిగా తాగను అని అన్నారు. చాలా సంతోషం. మీరు తాగననడం చాలా సంతోషం, మిమ్మల్ని అభినందిస్తున్నాను. నాక్కూడా అలాంటి అలవాట్లు లేవు కాబట్టి బాధ లేదు. మనిద్దరి మీద ఒక బాధ్యత వుంది. రాష్ట్రంలో ఎవరైతే ఒక బలహీనతకు లోనై ఎక్కువగా తాగి కుటుంబాన్ని సర్వనాశనం చేస్తున్నారో వాళ్లను కూడా మనం మోటివేట్ చేయాలి. మనందరం కూడా మానిపిస్తేనే తప్ప, అవసరమైతే మీరూ రండీ, నేనూ వస్తాను. బెల్ట్ షాపులు మానేద్దాం. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమాన్ని ఇద్దరం లీడ్ చేద్దాం. అప్పుడు ప్రజలు అప్రిషేయేట్ చేస్తారు. అదేమాదిరిగా ఎక్కడైనా సరే మీటింగ్‌లో మాట్లాడదాం. దశలవారీగా, ఏదైతే తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో జరిగిందో, అది మళ్లీ రిపీట్ కాకుండా వుండాలంటే మనం దీనిపైన సీరియస్‌గా నిర్ణయం తీసుకోవాలి. సామాజిక బాధ్యతతో మాట్లాడమని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ దశలో ప్రజారాజ్యం పార్టీ సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ గారు తమ స్థానం వద్ద నిలబడి " ముఖ్యమంత్రి గారు కిళ్లీ షాపులు అనుకుంటున్నారో, బెల్టు షాపులనుకుంటున్నారో చెప్పమనండి సార్" అని ప్రశ్నిస్తూ తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబడుతూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడూ.. కూర్చోండమ్మా.. చెబుతారు. ముఖ్యమంత్రి గారిది సుదీర్ఘమైన రిప్లై వుంది. అదయ్యాక, I will give you an opportunity అమ్మా. ముఖ్యమంత్రి గారూ..

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారూ.. ముఖ్యమంత్రి గారూ...

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ దానం నాగేందర్(ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి) : సార్.. నాకు కూడా అడిగే అవకాశం ఇవ్వండి. (మైకు లేకుండా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ధర్మాన ప్రసాదరావు గారూ..

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేనేమీ విమర్శలకు పోను గాని. ముఖ్యమంత్రి గారు చెప్పిందేమంటే సభ్యులు కొంతమంది మధ్యలో కామెంట్ చేసినప్పుడు గాని, ముందు పాలసీ డాక్యుమెంట్ మీద మాట్లాడినప్పుడు గాని ప్రభుత్వాన్ని నడపడానికి కేవలం ఎక్సైజ్ ఆదాయం మీద ఆధారపడిపోతున్నారనేది ప్రొజెక్ట్ చేసినప్పుడు, మిగతా ఆదాయాలతో ఎక్సైజ్ ఆదాయం ఈ రాష్ట్రానికి ఎంతున్నది అన్నది 2003 నుంచి ఇప్పటి వరకు కంపేర్ చేస్తూ చూపించారు. 8 పర్సెంట్ నుంచి 7 కు తగ్గిందే గాని, పెరగలేదన్నది ముఖ్యమంత్రి గారు చెప్పిన స్టాటిస్టిక్స్ సారాంశం.

ఇక రెండవది. చంద్రబాబు నాయుడు గారు మనకందరికీ ఒక హితవు చెప్పారు. మనమందాము, మనం చెబుదామని చెప్పి. మీరు ఆ మాట అనే అవకాశం మీకు లేదని నేనంటున్నాను. ఎందుకంటే, మానిపించినటువంటి దాన్ని ఈ రాష్ట్రంలో మంచో, చెడో తొందరపాటుతో గాని లేకపోతే పూర్తిగా అవగాహన చేసుకోకుండా గాని మద్యపాన నిషేధం మీద ఒక నిర్ణయం తీసుకున్నారు. తీసుకుంటే, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత సరైన సమయంలో సముచితమైన నిర్ణయమని మద్యపాన నిషేధంపై మీరు నిర్ణయం తీసుకున్నారు. సముచితమైన నిర్ణయమని అప్పుడు మీరు తీసుకుని, ఇప్పుడు మళ్లా అది సముచితం కాదని మీరనడానికి ఎక్కడ అవకాశముందని అంటున్నాను. ఎవరో అధికారంలోకి రానటువంటి పార్టీలెవరైనా అంటే అర్థముంది గాని, మీకు ఆ స్కోప్ లేదని అంటాను. మళ్లీ మద్యపానం మీరు ప్రవేశపెట్టినప్పుడు ఒక మాట చెప్పారు. ఇది సముచితమైన నిర్ణయమని అన్నారు. అప్పుడు సముచితం, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇది సముచితం కాదని చెప్పడానికి మీకు అవకాశం లేదనేది నా అభిప్రాయం.

MR. DEPUTY SPEAKER: Yes, Chandra Babu Naidu garu..

శ్రీ నారా చంద్రాబాబు నాయుడు : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఒక మంచి ఉద్దేశంతో మద్యపాన నిషేధం పెట్టాలని పెట్టాము. అయితే ఎక్కడికక్కడ మాఫియాలు తయారవుతున్నాయి, ఆ విధంగా మాఫియాలు తయారై లా అండ్ ఆర్డర్ సమస్యలూ, ఇవన్నీ వస్తున్నాయనే ఉద్దేశంతో ఆ రోజు కొంతవరకు మద్యపాన నిషేధానికి సడలింపు చేసాము. ఈ ఎన్నికల మ్యానిఫెస్టో మీది. (కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతిని సభలో చూపించారు) మీరు చాలా స్పష్టంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారు. దశల వారీగా మద్యపాన నిషేధం పెడతామని ఆ రోజు మీ పార్టీ ఉపన్యాసం చెప్పింది. నేనడుగుతున్నాను – నన్ను విమర్శించే నైతిక హక్కు మీ పార్టీకి లేదు. ఎప్పుడైతే ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజల్ని మోసం చేసారో, ఆ రోజే మీరు నైతిక హక్కు కోల్పోయారు. మీకు ధైర్యముంటే చెప్పండి. మా ఇష్ట ప్రకారం మద్యపానాన్ని పెంచుతాం, బెల్ట్ షాపులు పెడతాం, ఇష్టానుసారం చేస్తామని మీరు చెప్పండి. అదే ఉద్యమాన్ని తీసుకుని మిమ్మల్ని మెడలు వంచైనా సరే మద్యపానాన్ని కంట్రోల్ చేయకపోతే చూడండి.

(తిరిగి ప్రజారాజ్యం పార్టీ సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ గారిచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రిగారూ.. No, No. We will leave it at that. Let's go on to the Business. ముఖ్యమంత్రి గారు చెబుతారండీ..

(బెల్)

MR. AKBARUDDIN OWAISI: Sir, let the reply come. Otherwise, I may also be given opportunity.

MR. DEPUTY SPEAKER: I will ensure. I will definitely give you opportunity. Please cooperate. I request all the Hon'ble members to cooperate.

(Interruption)

డా. కె. రోశయ్య : అధ్యక్షా, నేను చంద్రబాబు నాయుడు గారికి గాని, మిగతావాళ్లందరికీ కూడా మనవి చేసేదేమంటే .. నేను కూడా పాత చరిత్రలోకి వెళ్లదలుచుకోకే అవేమీ మాట్లాడకుండా చాలా రిలవెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పాత కథల్లోకి వెళితే ఒకటి కాదు చాలా బయటకు వస్తాయి. కంకాళాలన్నీ బయటకు వస్తుంటాయి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మేము కూడా ప్రిపేర్డ్‌గా వున్నాము సార్. (మైకు లేకుండా)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

డా. కె. రోశయ్య : అధ్యక్షా, అధ్యక్షా..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్, మేము కూడా రెడీగా వున్నామండీ! దానికేముంది.

డా. కె. రోశయ్య : అధ్యక్షా...

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : ఎన్ని సంవత్సరాలు చెబుతారండీ, ఐదేళ్ల నుంచి చెబుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇప్పుడూ.. ఒక్క నిమిషమండీ. You have exhausted your time given for the discussion on the Governor's address. It is now time for the Hon'ble CM to give his reply. అదయ్యాక, అవసరమనుకుంటే మళ్లీ మాట్లాడుకోవచ్చు. Please do not interrupt for some time. దయచేసి కొంచెం సేపు ఇంటరప్ట్ చేయకండి. ముఖ్యమంత్రి గారూ ..

డా. కె. రోశయ్య : అధ్యక్షా, జనరల్‌గా పదే పదే కొంతమంది పెద్దలు అనుభవం గలిగినవారే బయట మాట్లాడారు. అలాగే లోపల కూడా మాట్లాడారు. ఈ ప్రభుత్వం అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచేస్తూ వుంది. అప్పులు విపరీతంగా పెరిగాయనే మాట చెప్పారు. అధ్యక్షా, ఇవి యాక్చువల్‌గా ఏ సంవత్సరం ఎంత పర్సెంటేజీ

అప్పు వుంది? ఈ డేటా ఒకసారి చూచుకుని ఆధారపూరితంగా ఇదిగో ఇది అక్రమంగా వుంది, వెనుకటి రోజుల్లో రాష్ట్రం మొత్తం ఖర్చుపెట్టేదానికి వంద ఆదాయం వుంటే, వందలో పదైతే ఇచ్చాము. ఇప్పుడు 500 అయ్యింది, మీరు 500 తెస్తున్నారంటే అర్థముంది. అలా కాకుండా పర్సెంటేజీలు ఎప్పుడూ కూడా చూస్తారు. వారైనా, మేమైనా, ఇంకొకరైనా. అధ్యక్షా, ఈ తెచ్చిన అప్పుల్లో నేనెప్పుడూ చెబుతుంటాను. అభివృద్ధి చెందే దేశాలు కాని, అభివృద్ధి చెందే రాష్ట్రాలు కాని అప్పు తేకుండా మడికట్టుకుని కూర్చోని రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేయడం యోగ్యమైన ఆలోచన కాదు.

మ. 1.40

మనకున్న సంపదతోబాటుగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టేదానికి కావలసిన డబ్బు తెచ్చుకోవాలి. కాని తెచ్చే అప్పు సరదాల కోసం, పౌడర్స్, స్నోలకు, సెంటుకు, వీటికి కాకుండా, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలి. అప్పు తేవడం తప్పు కాదని కాంగ్రెసేతర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పరిపాలించినప్పుడే చెప్పాను. మేము పరిపాలిస్తున్నప్పుడు కూడా చెబుతూ ఉన్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులుగారు " జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారని" అన్నారు)

MR.DEPUTY SPEAKER: Narasimhulu garu .. I have been repeatedly advising all the members not to make running commentaries while the Leader of the House is giving his reply.

డా.కె.రోశయ్య : ఇప్పుడే స్పీకర్ గారు ఒక మాటకు సలహా చెప్పారు. మీరు మాట్లాడినంతసేపు మాట్లాడారు, జవాబు చెప్పేదానికి కూడా ఆస్కారం ఇవ్వాలి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులుగారు " అప్పు ఎక్కడికి పోతుందో కూడా చెప్పాలి కదా సార్ " అన్నారు)

చెబుతాను.. ఆ మాటే చెప్పబోతున్నాను... కొంచెం ఓపికపట్టు.. అధ్యక్షా.. 1996-97లో రూ.2,056 కోట్లు బారోయింగ్స్ చేశారు, దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ కేవలం రూ.131 కోట్లు మాత్రమే. దయచేసి సభని నోట్ చేసుకోమని కోరుతున్నాను. 1996-97లో రూ.2056 కోట్లు అప్పు తెస్తే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టింది కేవలం రూ.131 కోట్లు మాత్రమే అంటే 6.37% only, out of the barrowings. 1997-08లో రూ.2,749 కోట్లు నెట్ బారోయింగ్స్ అయితే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.1,086 కోట్లు, అంటే 39.51 పర్సేంటేజ్. 1998-99లో రూ.3,936 కోట్లు అప్పు తెచ్చుకుంటే, రూ.1,385 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంటే 35.19 పెర్సెంట్. 1999-2000లో రూ.5,209 కోట్లు నెట్ బారోయింగ్స్ అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.1,992 కోట్లు, పర్సెంట్ వైజ్‌గా 38.24 పర్సెంట్. 2000-01లో రూ.6,537 కోట్లు నెట్ బారోయింగ్స్ అయితే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.2,723 కోట్లు, పర్సెంటేజ్ వైజ్ 41.66 పర్సెంట్. 2001-02లో రూ.6,841 కోట్లు నెట్ బారోయింగ్స్ తెచ్చుకుంటే, రూ.3,090 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద ఖర్చు పెట్టాం, పర్సెంటేజ్ వైజ్ 45.17 పర్సెంట్. 2002-03 లో రూ.7,591 కోట్లు అప్పుతెస్తే, రూ.3,796 కోట్లు ఖర్చుపెట్టాం, పర్సెంటేజ్ వైజ్ 50.01 పర్సెంట్. 2003-04లో రూ.7,505 కోట్లు

అప్పుతెచ్చుకుంటే, రూ.4,251 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టి, పర్సెంటేజ్‌లో లెక్కచూస్తే 56.64 పర్సెంట్. 2004-05లో రూ.8,805 కోట్లు అప్పు తెచ్చుకుంటే దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 5,414 కోట్లు, పర్సెంటేజ్ వైజ్ 61.49 పర్సెంట్. 2005-06లో మరొకసాగి రిపీట్ చేస్తున్నాను.. 2004-05లో రూ.8,805కోట్లు అప్పు తెచ్చాం, రూ.5,414 కోట్లు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పర్సెంటేజ్ వైజ్ 61.49 పర్సెంట్. 2005-06లో barrowings only Rs.4,014 crores as against the previous year's borrowings Rs.8,805 crores గాను రూ.4,014 కోట్లతోనే తెచ్చి, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.7,668 కోట్లు పెట్టాం, పర్సెంటేజ్ వైజ్‌గా 190.88 పర్సెంట్. 2006-07లో రూ.4,992 కోట్ల రుణాలు తీసుకువస్తే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.9,904 కోట్లు పెట్టాం, percentage was 198.40 percent. 2007-08లో రూ.7,080 కోట్లు తెచ్చాం, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.12,774 కోట్లు పర్సెంటేజ్ వైజ్ 180.42 పర్సెంట్.

అందువల్ల అధ్యక్షా.. అప్పు తేవడం నేరమనేది కాదు. తెచ్చిన అప్పుని ఎలా మనం ఖర్చుపెడుతున్నాం, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత అనేదానిని చూడాలి.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తనకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

ఇప్పుడిక మర్యాద కాదు.. న్యాయం కాదు, మీరు తరువాత మాట్లాడుదురు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచరూ.. అదే పీరియడ్‌లో 1995-2004 మధ్య.. ప్రతి పక్కళ్లం ఆస్థులు అప్పులు కూడా చూస్తాం కదా.. మనకు అప్పు ఎంతుంది, ఆస్థి ఎంతుంది, అప్పుకంటే మించిన ఆస్థి ఉందా? లేదూ.. ఆస్తులకంటే అప్పులెక్కువ ఉన్నాయా? ఏమైనా ప్రమాదంలో ఉన్నామా, లెక్క చూసుకుంటాం. ఆనాటి ప్రభుత్వంలో ఎసెట్ రూ.46 పైసలుంటే.. లైబులిటీ రూ.100 పైసలుంది. అంటే పెట్టుబడి క్రింద మనం పెట్టింది రూ.46 పైసలైతే, అప్పు మాత్రం రూ.100 పైసలు. ఇది ఎక్కడ కూడా ఈ రకమైన పద్ధతిని హర్షించరనే మాటను మనవిచేస్తున్నాను. 2004 నుంచి 2009 వరకు, మా సంగతి కూడా మీకు చెప్పాలి కదా.. ఎసెట్ రూ.100 పైసలుంటే.. లైబులిటీ కూడా రూ.100 పైసలే ఉంది. ఎసెట్ లైబులిటీ రేషియో ఈక్వల్‌గా మెంటింగ్ చేయగలిగాం. నేను ఇవన్నీ కూడా ఎందుకు మనవి చేస్తున్నానంటే, మీకు తెలియనివని కాదు, తెలిసి కూడా మీ ప్రసంగాలలో వేరే పిక్చర్ ఇచ్చే దానికి ప్రయత్నం చేశారు, దానిని సరిదిద్దే దానికే తప్పా మరొకటి కాదు.

శ్రీ జి.రామానాయుడు (మాడుగుల): భూమి ఎంత అమ్మారు?

డా.కె.రోశయ్య : అన్నీ అమ్మితేనేనండీ అప్పంటే.. అంటే ఒక్కటే.. అధ్యక్షా, ఎవరికో సందేహం వచ్చినట్లుగా ఉంది. మేము కోట్లు చేసేటువంటి భూమిని ఎకరం యాభైవేల చొప్పున ఆటలాడుకుంటానికి తొమ్మిదొందల ఎకరాలు, వెయ్యి ఎకరాలు ఇవ్వలేదు. బహిరంగ వేలం పెట్టి, అమ్మినాము. బడ్జెట్‌లో చూపించి అమ్మినాము.

(అంతరాయం)

MR.SPEAKER: No running commentary please. Don't provoke, don't ask for it. Please sit-down.

(అంతరాయం)

DR.K.ROSAIAH: I am not yielding. సార్ ఇది న్యాయం కాదు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ సార్.. మన రాష్ట్ర బడ్జెట్ మీద మూడు రెట్లు సార్.. వ్యాన్‌పిక్ సంగతేమిటీ? ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలో పేదల భూములు తీసి పెద్దలకిచ్చారు..

MR.SPEAKER: Narendra garu.. Please take your seat

(గౌరవ సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌గారి నుండి సభకు అంతరాయం)

MR.SPEAKER: Narendra garu.. Please take your seat.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్షంలో కూర్చున్న నా మిత్రులకు నేనొకటి మనవి చేస్తున్నాను. మీరు మాట్లాడుతున్నప్పుడు ఎంత సైలెంట్‌గా కూర్చున్నామో.. దయచేసి ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. మీరిలా ప్రతి మాటకీ.. చంద్రబాబుగారు లేచారు.. రెండు సార్లు ఈల్డ్ అయ్యాను.. అదే అదునుగా తీసుకొని, నేన్ లెగుస్తాన్.. నేన్ లెగుస్తాన్.. అందరు లెగవడమేగా.. పద్ధతి కాదు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : మీరు వాస్తవాలు చెబుతున్నారు కదా! ఆ వాస్తవాలను సరిదిద్దుదామని..

డా.కె.రోశయ్య : అధ్యక్షా, వారెవరో గౌరవ సభ్యులు సందేహం అడిగియున్నారు. మామూలుగా ఎసెట్, లయబులిటీ రేషియో ఫిక్స్ చేసేటప్పుడు, మేము తెచ్చినటువంటి అప్పులేకాకుండా.. సేల్ అఫ్ ల్యాండ్‌ను కూడా కలుపుకొనే చెబుతున్నాం. దానిని మినహాయించి చెప్పడం లేదు.

అధ్యక్షా, మా కేటాయింపుల్లో కూడా దయచేసి గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రానికి వ్యవసాయం చాలా ప్రాధాన్యత కలిగినటువంటి రంగం. ప్రభుత్వానికి ఎవరొచ్చినప్పటికీ కూడా వ్యవసాయాన్ని మర్చిపోవడం సాధ్యం కానటువంటి మాట. వ్యవసాయానికి తగినటువంటి ప్రోత్సాహామివ్వాలని అందరం కూడా ప్రయత్నం చేస్తాం. అయితే, ఆచరణలో ఆ ప్రయత్నం ఎలా సాగిందనే దానికి 2003-04లో వ్యవసాయం అనుబంధ రంగాలకు రూ.1,166 కోట్లు, 2009-10లో రూ.2,612 కోట్లు, 2010-11 నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూ.3,028 కోట్లు అంటే గత సంవత్సరం కంటే 2010-11లో రూ.416 కోట్లు అదనంగా కేటాయించాం.

SRI A.REVANTH REDDY: What is the Budget ratio Sir?

MR..SPEAKER: . No commentary please.

డా.కె.రోశయ్య : గ్రామీణాభివృద్ధికి 2003-04లో రూ.3,568 కోట్లు, 2009-10లో రూ.4,959 కోట్లు, 2010-11లో రూ.6,161 కోట్లు కేటాయించాం, అంటే గత సంవత్సరం కంటే 2010-11లో రూ.1,202 కోట్లు అదనంగా కేటాయించాం. అలాగే విద్య 2003-04లో రూ.4,904 కోట్లు, 2009-10లో రూ.10,355 కోట్లు, 2010-11లో రూ.11,926 కోట్లు కెటాయించాం, అంటే గత సంవత్సరం కంటే రూ.1,572 కోట్లు అదనంగా ఈ సంవత్సరం కేటాయించాం.

మ.1.50

విద్య, ఆరోగ్యం చాలా ప్రధానమని దేశమంతా గుర్తించిన కాలంలో ఉన్నాము. దానికి అనుగుణంగానే 2003-2004 సంవత్సరంలో రూ.1689 కోట్లు మాత్రమే ఆరోగ్యానికి కేటాయించామనుకుంటే, 2009-2010 సంవత్సరంలో రూ.3,821 కోట్లు కేటాయించాం. 2010-2011 సంవత్సరంలో రూ.4,295 కోట్లు కేటాయించాం. గత సంవత్సరం కంటే రూ.474 కోట్లు అదనంగా కేటాయించాం.

SRI AKBARUDDIN OWAISI: Sir, Governor's speech is the policy document of the Government and Chief Minister's reply is expected to confine to the same. But, the Chief Minister's reply is giving an impression as if he is replying to the budget discussion. While replying to the budget discussion, he can give detailed information to all these things.

DR.K.ROSAIAH: Akbaruddin Garu, kindly listen to me. I said in the beginning itself. I would like to avoid repetition to the extent possible. If there is slight repetition you have to bear with me, that is what I said. Because, on the Governor's speech also speeches have been made more or less on the same pattern.

SRI AKBARUDDIN OWAISI: But Sir, you can do so while replying to the Budget discussion..

MR.SPEAKER: O.K, we will leave it here.

DR.K.ROSAIAH: O.K, I will take your advice. I will try to reply under the debate on the budget, about the budget figures. But coming to the present situation about the Governor's Address and Motion of Thanks for the Governor's address... గవర్నర్ గారు చేసిన ప్రసంగంలో దేశంలో ఉన్నటువంటి పరిస్థితులను ఉటంకిస్తూ మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను కూడా ప్రస్తావన చేయడం జరిగింది. అయితే కొంత మంది మిత్రులు గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని వున్న పరిస్థితులకు సంబంధించి ప్రస్తావన లేదు అనే మాట అన్నారు. ఉదయం సభలో గౌరవ సభ్యులందరు ఉన్నప్పుడే వారికి సభ ద్వారా మనవి చేశాను. అది ఒక ప్రత్యేకమైన పరిశీలనలో కేంద్ర ప్రభుత్వ పరిధిలో వున్నది. దాని గురించి మనం పదే పదే చర్చించుకోవడం అంత వాంఛనీయం కాదేమోననే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప గవర్నర్ గారు గాని ప్రభుత్వం గాని వాస్తవ రూపాలను కప్పిపుచ్చేందుకు గాని, ప్రజలు వాస్తవాలు తెలుసుకోకుండా మభ్య పెట్టడానికి గాని ఎప్పుడూ ప్రయత్నం చేయమనే మాటను మీకు మనవి చేస్తున్నాను.

ఇక పరిపాలనా సంబంధమైన సూచనలను కూడా కొందరు మిత్రులు చేశారు. ముఖ్యంగా మిత్రులు అక్బరుద్దీన్ గారు మైనారిటీల నాలుగు శాతం రిజర్వేషన్‌కు సంబంధించి కూడా ప్రస్తావించారు. నాలుగు శాతం రిజర్వేషన్ గురించి రాష్ట్రంలో ముఖ్యంగా మైనారిటీలలో తీవ్రమైన ఆవేదన, ఆందోళన ఉన్న మాట వాస్తవం.

హైకోర్టు నుంచి నాలుగు శాతం రిజర్వేషన్ ముస్లింలకు చెల్లదని ఏదైతే తీర్పు వచ్చిందో ఇమ్మీడియట్‌గా within few hours సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని ప్రయత్నాలు ప్రారంభించింది. నేను స్వయంగా 'లా' మినిస్టర్‌తో మాట్లాడాను. సొలిసిటర్ జనరల్ వారిని కూడా ఎంగేజ్ చేయమని కోరితే తప్పనిసరిగా ఎంగేజ్ చేద్దామని వారు చెప్పారు. అంతే కాకుండా ప్రముఖ న్యాయవాది అయిన పరాశరన్ గార్కి, నేను టెలిఫోన్ చేసి సంబంధిత కేసును టేకప్ చేసి సహాయం చేయమని కోరితే, దానికి వారు కూడా అంగీకరించారు. ఇదివరలో దీనికి సంబంధించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించినదే. రాష్ట్ర ప్రభుత్వం అదే తీర్మానానికి కట్టుబడి మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టులో కూడా మనకు అనుకూలమైన రీతిలో సంపాదించేందుకు కఠోరమైన దీక్షతో ప్రయత్నం చేస్తుందే తప్ప దీనికి సంబంధించి ఎవ్వరికీ కూడా ఎలాంటి సందేహాలు ఉండనవసరం లేదనే మాట మనవి చేస్తూ ఇంకా మిగతా విషయాలు ఏమైనా వుంటే అక్బరుద్దీన్ గారు చెప్పినట్లుగా బడ్జెట్‌పైన చర్చ జరిగి వాటికి రిప్లై చెప్పే సందర్భంలో నేను మనవి చేస్తాను. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించమని కోరుతున్నాను.

MR.SPEAKER: Chandrababu Naidu Garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు కొన్ని wrong priorities తో ముందుకు పోతున్నారు. అక్బరుద్దీన్ గారు చెప్పినట్లుగా గవర్నర్ గారి ప్రసంగం మీద ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతున్నారు. మళ్లీ బడ్జెట్‌కు సంబంధించి ఫినాన్స్ మినిస్టర్‌గా మీరే కనుక facts and figures మాట్లాడమని వారు చెప్పారు. అయితే ఇప్పుడు ఏం జరిగిందంటే మొదటికే మోసం వచ్చింది, ముఖ్యమంత్రిగారు ఏం మాట్లాడకుండా కూర్చున్నారు.

మేము కొన్ని మౌలికమైన సమస్యలను లేవనెత్తాం. మేము విమర్శలకు పోలేదు. అధికార పార్టీవారే మమ్మల్ని కంపేర్ చేస్తూ కొన్ని విమర్శలు చేశారు. మేం ఆ విధంగా కూడా చేయలేదు. నేను చెప్పింది కేవలం రాష్ట్రాన్ని బాగుచేయడానికి ఏం చేయాలని మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడిగాము. వాటికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకుండా ఏం చేశారంటే మళ్లీ రూ.1 లక్ష 13 వేల కోట్ల బడ్జెట్‌ను తీసుకొచ్చారు. మీరు ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెడతారన్నది చెప్పలేదు. ఇప్పటి వరకు కూడా రూ.30 వేల కోట్లు అప్పులు ఉన్నాయి. రోశయ్యగారు ఫినాన్స్ మినిస్టర్‌గా పదహారు సంవత్సరాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వారు చెప్పేది ఎలా వుందంటే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చెబుతూ మాకు ఏం తెలియనట్లు భూములు కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ఏవైతే మనం మెజర్ చేయలేదో అవి కూడా ఆస్తుల్లోకి తీసుకువస్తున్నారు.

డా.కె.రోశయ్యః చంద్రబాబునాయుడు గారు గమనించలేదన్నంత దుస్సాహసం నేను చేయను. You are a well educated man, పి.హెచ్.డి చేశారు మిమ్మల్ని నేను ఆ విధంగా అంటానా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు కూడా తప్పించుకోవడంలో చాలా తెలివైన వారు, దాన్ని కాదనలేము. మేము మిమ్మల్ని మౌలికంగా కొన్ని క్వశ్చన్స్ అడిగాం. 2004 సంవత్సరం నుండి ఆదాయాలు బాగా పెరిగాయి. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదాయం పెరగలేదు. ఎప్పుడు కూడా ఆదాయాలు పెరగాలంటే రెండు, మూడు సంవత్సరాలు అభివృద్ధి చేస్తే ఆదాయం

పెరుగుతుంది. అప్పట్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక భూమ్ రావడం, వర్షాలు పడటం, ముందు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల దేశమంతటా ఆదాయాలు పెరిగాయి, మన రాష్ట్రంలో కూడా పెరిగింది. 2008-09 సంవత్సరం వరకు మీరు అనుకున్నట్లుగా అప్పులు తేవడం, ఆదాయాలు పెరగడం అన్నీ జరిగాయి. ఇప్పుడు మీరు చెప్పిన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూసినట్లైతే మళ్లీ నెగటివ్ గ్రోత్. ఏదైతే ఒక పద్ధతి ప్రకారం ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలో పెట్టామో అది ఇప్పుడు గాడి తప్పింది. నెగటివ్ గ్రోత్ వచ్చే పరిస్థితి వచ్చింది. దానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత. నేను మిమ్మల్ని అడేగేదేమంటే మీ పాలసీ డాక్యుమెంట్‌లో మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో రెండు విషయాలు మాత్రమే చెప్పారు. ఒకటి ఒక మనిషికి ఆరు కేజీల చొప్పున నెలకు ప్రతి కుటుంబానికి ముప్పై కిలోల బియ్యం రెండు రూపాయలకు కిలో చొప్పున ఇస్తామని, రెండవది ఏడు గంటల ఉచిత కరెంటుకు బదులుగా తొమ్మిది గంటలు ఉచిత కరెంటునిస్తామని చెప్పారు. కనీసం అవి కూడా మీరు ఇవ్వలేకపోయారు.

ఇక మైనింగ్ గురించి చెప్పాలంటే మొత్తం రాష్ట్రానికి చెందవలసిన సంపద కొంత మంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది, అది చాలా ధారుణం. ఇంకొకటి జలయజ్ఞం గురించి అడిగాము. నిన్న కూడా ముఖ్యమంత్రి గారు విశాఖపట్నంలో మాట్లాడుతూ రూ.50 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు కానీ ఒక్క ఎకరా ఆయకట్టు రాలేదు. మీరు నాన్ పర్ఫార్మెన్స్ అస్సెట్స్ తయారు చేశారు. మీరు కట్టిన ఇరిగేషన్ వల్ల ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదు. ప్రియారిటైజ్ చేసి వుంటే ఇప్పటికి ఆదాయం పెరిగి వుండేది. కరువులో కూడా ఒక్కరికి ఉపయోగపడే విధంగా చేయలేదు. ఇప్పటికైనా సరే మీరు ఏం చేయబోతున్నారు, ఎప్పటికి పూర్తి చేస్తారు, ఏ విధంగా డబ్బులు తెస్తారని అడుగుతున్నారు.

ఇంకొకటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి MSP అన్నారు. కందిపప్పు కిలో రూ.35/- కే ఇస్తున్నామని చెప్పుకుంటున్నారే తప్ప ధరలు తగ్గించడంలో నిర్దుష్టమైన ఆలోచన మీరు చేయలేదు.

MR.SPEAKER: Please clarifications.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, పాలసీ డాక్యుమెంటు కనుక దీనిపైననే క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ధరల నియంత్రణ గురించి మాకు సంబంధం లేదు, కేంద్రానికి సంబంధం అనేమాట చెబుతున్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో వున్నది. మీరు మీ యొక్క బాధ్యతను తప్పించుకోలేరు. నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయడంలో కేంద్రం గాని రాష్ట్రం గాని పూర్తిగా విఫలమయింది.

కరువు, వరదలు అనేవి పెద్ద సమస్య. వీటికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో ఫెయిల్ అయ్యారు. మేం ఆ విషయమే చెప్పాము. ఆ విధంగా కాదు మేం ఈ ప్రయత్నం చేస్తామని చెప్పే పరిస్థితులలో కూడా మీరు లేరు.

రాష్ట్రంలో సంక్షేమం చాలా ధారుణంగా తయారయింది. Hostel inmates are starving for three days మూడు రోజులు తిండిలేకుండా పడిపోతే హాస్పటళ్లలకు చదువుకునే పిల్లలను తీసుకువెళ్లే పరిస్థితి వచ్చింది. మధ్యాహ్న భోజన పథకానికి మీరు నిధులు కేటాయించడం లేదు. దీని గురించి స్పీకర్ గార్కి మేం రెయిజ్ చేశాం. దీన్కి సంబంధించిన స్టేట్‌మెంటును ఇప్పిస్తామని చెప్పారు. ఇంత వరకు ఆ స్టేట్‌మెంటు

కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. కాబట్టి సంక్షేమం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. దీని గురించి కూడా మేం అడిగాము. అంతే కాకుండా వైద్యంలో కూడా చాలా సమస్యలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ అంటున్నారు, ఆరోగ్యశ్రీలో ఇవన్నీ యాడ్ చేస్తారా లేదా అని అడుగుతున్నాను.

మ. 2.00

తరువాత ఆర్థిక మండళ్లు అంటున్నారు. రాష్ట్రంలో 103 ఎస్.ఇ.జెడ్‌లు పెట్టామన్నారు. 70 ఎస్.ఇ.జెడ్‌లు అమలు అయినాయని మీరు అన్నారు. కానీ ఎక్కడ కూడా ఉపాధి రాలేదు. రాష్ట్రానికి ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదు. దాని మీద విధానమేమిటో చెప్పాల్సి వుంది. లేదా దీన్ని కూడా తిరిగి వారికే ఇస్తారా. ఇలాంటి నిర్దిష్టమైనటువంటి వాటిపైన మీ విధానాన్ని చెప్పవలసివుంది . మీరు లా అండ్ ఆర్డర్ విషయంలో గానీ, అవినీతి విషయాన్ని గురించి గానీ కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆ ఇష్యూస్ మీద కూడా మీ స్పష్టమైన వైఖరిని చెప్పండి. ఆ విషయంలో మేము ఈ రకమైన విధానాన్ని అవలంభిస్తామని చెప్పండి. ఫిగర్స్ వుంటే మళ్లీ మీరు బడ్జెట్‌లో వస్తారు. మేము మళ్లీ అప్పుడు మాట్లాడతాం.

శ్రీ కె.చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో మాకు కొన్ని అనుమానాలు వున్నాయి. మేము వాటినన్నింటిని అడిగాం. వారి నుంచి అందులో సరైన సమాధానాలు వస్తాయనే ఆశాభావంతో వేచి చూశాం. కానీ, పూర్తి స్థాయిలో మమ్మల్ని సంతృప్తిపరచకుండానే వారు సమాధానం చెప్పడం జరిగింది. అందులో మాకు కొంత అసంతృప్తి వున్నది. శాంతిభద్రతల విషయంలోనే మేము ప్రభుత్వాన్ని పదే, పదే అడుగుతున్నాం. కానీ అటువంటి శాంతిభద్రత విషయంలో ఎలాంటి ప్రస్తావన రాకుండా వారు వారి ప్రసంగాన్ని ముగించడమనేది మాత్రం మాకు చాలా అసంతృప్తిగా వుంది. వారు శాంతిభద్రత విషయంలో మాకు గాకుండా యావత్ ప్రజానీకానికి సమాధానం ఒక మాటగా చెప్పి వాళ్లకు ఒక భరోసా, ఒక భద్రతాభావం ఇచ్చి, ఇంతవరకు ఈ విధమైన తప్పులు జరిగినాయి, ఇక మీదట ఇలాంటివి పునారావృతం కావనే భావన ప్రజానీకానికి కల్గించే విధంగా ప్రభుత్వం సమాధానం చెబుతుందని నేను ఊహించాను. కానీ, ముఖ్యమంత్రిగారు సరైన రీతిలో సమాధానం చెప్పలేదు. తరువాత ముప్పై కిలోల బియ్యం మరియు తొమ్మిది గంటల విద్యుత్తు గురించి ప్రస్తావించారు. అందులో ముఖ్యమంత్రిగారు సరైన రీతిలో గాకుండా, సమాధానాన్ని దాటవేసే విధంగా కనిపిస్తుంది. అదేవిధంగా రేషన్ కార్డుల ఏరివేత విషయంలో పొరపాట్లు జరిగినాయని వారు అంటున్నారు. ఈ తప్పులు జరిగినాయని గానీ, తప్పులు సరిదిద్దుకునే విషయంలో, ఈ ఏరివేత కార్యక్రమంలో భాగంలో అర్హులైన పేదప్రజలకు ఇచ్చిన రేషన్ కార్డులను కూడా రద్దు చేస్తున్నారు. ఈ విషయంలో చాలా ప్రాంతాల్లో తప్పులు దొర్లుతున్నాయి. అధికార యంత్రాంగం ఈ విషయంలో ఎంతవరకు సైంటిఫిక్ వేలో చేస్తారనే దాంట్లో మాకు చాలా అనుమానాలున్నాయి. ఎందుకంటే ఒక రేషన్ కార్డ్ అంటే కేవలం రేషన్ షాప్‌లో బియ్యం, కందిపప్పులు, నూనె వంటివి చౌకధరలకు ఇస్తారనేదే కాదు, అందులో ఆరోగ్యశ్రీ కూడా ఇమిడి వున్నది, అందులో ఇందిరమ్మ ఇళ్లు ఆధారపడి వున్నాయి. అలా ఎన్నో అభివృద్ధి పథకాలు ఆ ఒక్క రేషన్ కార్డుపై ఆధారపడి వున్నాయి. అంటే ఒక పేదవాడి బ్రతుకును అతలాకుతలం చేయడానికే, ఒకే ఒక క్షణంలో ఆలోచించకుండా క్రింది స్థాయి అధికారి ఆ కార్డును ఏరివేస్తే కనుక వాళ్ల జీవితమే మొత్తం మీద లేకుండా పోతుంది. కావున అలాంటి పరిస్థితి రానివ్వకుండా, దాన్ని చాలా కట్టుదిట్టంగా, సైంటిఫిక్ వేలో చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. సరైన పరిశీలనలేకుండా అనర్హులకు పంపిణీ చేసినటువంటి రేషన్ కార్డుల ఏరివేత విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకొనకపోయినట్లైతే

ప్రజా ఆగ్రహానికి గురికావల్సిన పరిస్థితి ప్రభుత్వానికి వస్తుంది. ఆ విషయంలో ప్రభుత్వం దాటవేసే పరిస్థితిని కొన సాగించినట్లైతే చాలా ప్రమాదకరంగా వుంటుంది.

తరువాత అధిక ధరల నియంత్రణ విషయంలో ముఖ్యమంత్రిగారు సంతృప్తికరంగా సమాధానం చెప్ప డంలో విఫలం అయ్యారు. యావత్ భారత దేశంలోనే ~~ఈ~~ అధిక ధరలు వున్నాయి, మనమేమి చేస్తామనే రీతిలో వారు సమాధానం చెప్పడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించి అధిక ధరలను ఎంతవరకు మనం నియంత్రించవచ్చు, మనం ఎంతవరకు మార్కెట్ ఇంట్రవెన్షన్‌లో వాటిని స్థిరీకరించవచ్చు అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయాల్సి వుంది. అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి, ధరల స్థిరీకరణ అనే అంశంలో ఏ మాత్రం చర్చ లేదు. ఆ విషయంలో మాకు ఇంకా కొన్ని అనుమానాలున్నాయి. ఏదిఏమైనప్పటికీ, పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా ముఖ్యమంత్రిగారు చెబుతారనుకున్న విషయాలు ఏవి చర్చకు రాకపోవడం, వారు అర్థాంతరంగా వారి ప్రసంగాన్ని ముగించడమనేది, మాకు కొంచెం డిస్-సాటిస్‌ఫ్యాక్షన్‌గా వుంది. కావున ముఖ్యమంత్రిగారు మా తృప్తిమేరకు సమాధానం చెప్పాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, the Reply given by the Hon'ble Chief Minister was very short and it has not covered many issues which were discussed and raised by all the Opposition Parties. Hence I am compelled to raise once again the issues which remained unanswered.

The most important issue that was raised by me and answered by the Hon'ble Chief Minister is about 4% Reservation. I thank the Hon'ble Chief Minister for that. Tomorrow or day after tomorrow, we will have a short discussion and on that a detailed reply could be given.

On the issue of Telangana, all the Political parties are trying to take a lead and portraying as champions of Telangana. I am not in that race, nor my Party is there. Our concern is to seek justice to the unjust caused to the region for the past 50 years. In my speech I had requested the Government – whatsoever, whatever, in favour or against whatever Sri Krishna Committee gives its report, it will be on 31st December. It is a very long time. Till then we need to implement because we are still in Andhra Pradesh. Andhra Pradesh has promised that the region would be given the due share in the jobs, in water resources, in revenue distribution. But that has not been done. I had raised this issue, but it has not been replied by the Hon'ble Chief Miniter. In this House also it was promised that GO. 610 would be implemented. What is the Government going to do for implementation of GO.610? Is the Government going to constitute a Committee to look into the implementation of GO.610?

On behalf of my party I had requested that Pranahita, Chevella, Sujala, Shravanthi Project should be taken up as a National Project. In that regard the Leaders of all Political Parties should go to Delhi and give a Representation to the Hon'ble Prime Minister. If this Project is taken up, the total ayacut expected to be covered would be 16,40,000 acres ie., Adilabad district 1,56,500 acres, Karimnagar 1,71,000 acres, Nizamabad 3,00,045, Medak 5,19,152, Nalgonda, 2,29,832, Rangareddy 2,46,204 and Warangal 1,00,083. For this no reply has been given.

Under some agreements, merger happened. Those agreements were not fulfilled. Six Point Formula and Presidential Orders were among them. I have asked about Girglani's Recommendation. That has also not been replied. As per one of the agreements, the post of Deputy Chief Minister should be from Telangana whenever the Chief Minister is from Andhra region. That has also not been replied. I would like to know specifically from the Hon'ble Chief Minister.

I have made a request that we should enact a law to the effect that if anybody uses the word 'Settler', he should be prosecuted. That law should be so strong as in the case of SC/ST Act, because we all are Indians and more than regionalism there has to be Indianizm. But people are forgetting about our country being Indianizm as they are more bothered about regionalizm.

Nothing has been spelt out as to what and how the Government is going to control the on-going law and order problem. I appreciate that an appeal was made by all the political parties. I was not given an opportunity, but the Hon'ble Speaker had made an appeal on my behalf also for peace to be prevailed in the State. But, unless and until confidence is boosted up and some measures are taken to ensure that law and order prevails in the state, I don't think that such appeals would serve any purpose.

(INTERRUPTIONS)

About Hyderabad City nothing has been mentioned . When will metro train come? Whether it comes or not?. MMTS Second Phase – Rs. 500.00 crore is needed. Is this MMTS train going to come to Hyderabad or not? I had also made a specific request about the third phase of Krishna Water. That is the rightful waters of Hyderabad City. What about waters? Is the Government going to reply on this? The total cost of the Project is Rs. 370.00 crores and we don't need more. For Godavari Water, we have laid pipes with Rs.1200.00 crores. When will these pipes get used? When will the water come? Please spell out about Third Phase of Krishna Water.

Hon'ble Chief Minister is mentioning about pensions. The old age pensions in the State are 12,67,954. Widow Pensions are 6,78,104.

MR. SPEAKER: It is not correct. It is 6,71,000.

SRI AKBARUDDIN OWAISI: If it is wrong, RTI Officials should be asked for. I have got information from them.

In these pensions, the percentage of Muslim is very less. It is only 4.8 per cent. That should be increased. Under housing also, the percentage of Muslims and Minorities are only 5.8. That also needs to be increased. In land distribution also, the percentage of Muslim has been only 1.4. That also needs to be taken care. About essential commodities – ration cards have been increased, but the fair price shops have not been increased correspondingly. A family lives in one locality and they have to go to another locality for getting ration. New ration Shops need to be opened in the respective localities. This problem needs to be taken care of.

One SEZ was approved in Maheswaram near International Airport. 100 acres were given for SEZ. crores of rupees were spent on it. Late Hon'ble Chief Minister gave 50 acres of land on my Party's demand to Wakf Board because that land belongs to Wakf Board or darga. In that, 50 acres are lying. People are trying to encroach upon that land. I requested the Government. SEZ is there on 100 acres. 50 acres of land belongs to Housing Board and another 50 acres of land belongs to Wakf Board. Let the Housing Board and the Wakf Board come to an agreement and share the amounts generated as a deposit or rentals.

Wakf Board has three Members. Legislature membership is vacant. Member of Parliament is vacant. There is no Chairman in Wakf Board. For Minority Commission there is no Chairman. It needs to be constituted. I hope that the Hon'ble Chief Minister will give his reply to all these points.

Thank you.

మ.2.10

డా.కె.రోశయ్య: అధ్యక్షా, ప్రధానంగా చంద్రబాబునాయుడుగారు, చిరంజీవిగారు, వారు ఇద్దరు మెన్షన్ చేసింది మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో 30 కెజిలు బియ్యం ఇస్తామని 9 గంటలు ఉచిత్ విద్యుత్ ఇస్తామని అన్నారు, వాటి సంగతి ఏమి ప్రస్తావించలేదనే మాట చెప్పారు. 2009లో మేము ఇచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలో 5 సంవత్సరముల పిరియడ్‌కు సంబంధించినమ్యానిఫెస్టో, 5 మాసాలకు కాదు. ఒకొక్క ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాము. నేను నిన్న, మొన్న కూడా జవాబు చెప్పాను. మరల చెబుతున్నాను. బియ్యానికి సంబంధించి ఇదివరలో మనకు వస్తునటువంటి బియ్యం నెలకు 3 1/2లక్షల టన్నులు కోటా వస్తున్నది. ఇది మనం ఇచ్చినటువంటి తెల్లకార్డుల కుటుంబానికి 20 కేజిలు ఇచ్చే దానికి సరిపోతుంది. దీనిలో కేంద్ర ప్రభుత్వం దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గుతుందనే భావంతో 35 వేల టన్నులు కోత పెట్టారు. ఆ కోతను పునరుద్ధరించాలని, మాకు ఇవ్వాలనివున్నా ఒక వైపున అదనంగా లక్షా 75వేల టన్నులు నెలకు ఇస్తే తప్ప 20 కేజిల బియ్యాన్ని 30 కేజిలకు చేయడం సాధ్యం కాదు. బియ్యం కోటాను సంపాధించేదానికి మేము అధికారంలోకి వచ్చిన తరువాత నేను పార్లమెంటు సభ్యులందిరితో సమావేశం పెట్టి మీ గుడ్ ఆఫీసస్ ఉపయోగించండి, డిల్లీలో మేము ప్రయత్నం చేస్తున్నాము. మీరు కూడా అగ్రికల్చర్ మంత్రిగారికి చెప్పండి. అసలు ఇచ్చే దాంట్లో కోత పెడితే అదనంగా ఇచ్చేది ఎక్కడ నుంచి వస్తుంది. అదనపు కోటా ఇప్పించండి అంటే వారు చెప్పేది మీరు ఓపెన్ మార్కెట్‌లో ఖరీదు చేసుకోవలసింది తప్ప మేము మీకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఇస్తున్న రేటుతో మేము ఇవ్వలేమని వారు చెబుతున్నారు. కాదు ఇవ్వాలని మనం కోరుతున్నాము. ఇది ప్రధాన మంత్రిగారికి కూడా చెప్పాను. మాకు చేతనైనటువంటి ప్రయత్నం చిత్తశుద్ధితో కూడినటువంటి ప్రయత్నం చేస్తున్నాము. అలాగా 7 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం కూడా మీ అందరికి తెలుసు. మన విద్యుత్ ఉత్పాదనకు మన డిమాండ్‌కి చాలా వ్యత్యాసం ఇప్పటికే వున్నది. ఎన్ని ప్రయత్నాలు చేసినా వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చుడం సాధ్యం కాదు. ఒక పవర్ ప్రాజెక్టు రావాలంటే జస్టేషన్ పిరియడ్ ఎంత కాలం పడుతుందో అందరికి తెలిసిందే. ఒకవైపున చేస్తున్న ఉత్పాదన పెంచుకొనడానికి మరొక వైపున 7 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం కోసం కొన్ని సందర్భాలలో యూనిట్ 12 రూపాయల వరకు ఖరీదు చేసి మాట నిలబెట్టుకొన్నటువంటి ప్రభుత్వం ఇది. అందుల వల్ల 9 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తారు కదా అంటే **yes comitment is comitment** నేను కాదనడంలేదు. 5 నెలలో, నెల రోజుల్లోనో ఎన్నికల కాగానో ఇస్తామని కాదు. over period కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినటువంటి వాగ్దానాన్ని అమలుపరుస్తుంది.దీనికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము.

రేషన్ షాపుల్లో డిస్ట్రిబ్యూషన్ సవ్యంగా లేదు 1,2 రోజులు మాత్రం ఇచ్చి దాని తరువాత షాపు క్లోజ్ చేస్తున్నారు, సరుకు అయిపోయింది అనే మాట చిరంజీవిగారు చెప్పారు. ప్రత్యేకంగా వారి నియోజకవర్గంలో అట్లాంటిది ఏమైనా వుందేమో లేదా బయట నుంచి ఎక్కడైనా సరే రేషన్ షాపు కార్డు హోల్డర్‌కి ఇవ్వవలసిన బియ్యాన్ని ఇవ్వకుండా అతను సాయంత్రం మూసివేసి, తెల్లవారి మూసివేసి వెళ్లిపోతే అది చట్టరీత్యా నేరం అవుతుంది. అతను ఇచ్చి తీరాలి, దానికి కావలసిన చర్యలు తీసుకోడానికి స్పెసిఫిక్ ఎగ్జాంపుల్సు వుంటే చర్య తీసుకుంటాము అనే మాట మనవిచేస్తున్నాను. అర్హులైనటువంటి వారికి వేరివేతలో కొంతమందికి పోతున్నాయని మాట అన్నారు. దానికి ఒక సిస్టమ్ వున్నది. ఒకేసారి ఆఫీసర్లు వెళ్లి తీసివేయడం కాదు. అక్కడ గ్రామ సభ పెడుతున్నారు. గ్రామ సభ అప్రూవల్ అయిన తరువాత చేస్తున్నారు. అది అయిన తరువాత కూడా కొన్ని అన్యాయాలు జరుగుతున్నాయి గ్రామ సభలో కూడా అంటే జూపల్లి కృష్ణారావు, సంబందించిన మంత్రి, నిన్న,

మొన్న, దాని మీద జాయింటు కలక్టర్ల సమావేశం పెట్టి వారి అందరికి కూడా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. our intention is very clear అర్హత కల్గిన పేద వాడికి అన్యాయం జరగకూడదు. అదే సమయంలో పేద వాడి పేరు మీద సంపన్న వర్గాల వారు కాని అర్హత లేనటువంటి వారు కాని దోచుకోకూడదు అనేదే తప్ప అర్హులైనటువంటి వారికి అన్యాయం చేయాలని కానే కాదు అనే మాట నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

అక్బరుద్దీన్ ఒవైసీగారు 610 జిఒ గురించి చెప్పారు. 610 జిఒ కోసం ఇది వరలో చేస్తునటువంటి ప్రయత్నం తమ అందరికి తెలుసు. 610 జి.ఒ. ఇంప్లిమెంటేషన్ కోసం చిత్తశుద్ధితోనే హౌస్ కమిటి ఉత్తమకుమార్ రెడ్డిగారిని ఛైర్మన్‌గా వేసి నడుపుతూ వచ్చాము. నేను సభ్యుల సలహాలు కూడా కోరుతున్నాను. ఇవాళ కాకపోతే రేపు బడ్జెట్ మీద మాట్లాడేటప్పుడు మీరు చెప్పండి. ఒక మెకానిజం ఏదన్నా సృష్టించి పర్మినెంటుగా ఆ మెకానిజం ద్వారా 610 జిఒ ఇంప్లిమెంటేషన్ చూద్దాము. ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. 610 జిఒ అమలుకు మేము స్పష్టమైనటువంటి అవగాహనతో అమలు చేయాలని వున్నాము. నేను పేర్లు చెప్పడం నామోషిగా వుంటుంది.

మ.2.20

అధ్యక్షా, కొంతమంది అక్కడ కూర్చొని బల్లగుద్ది 610 జీ.ఓ., అమలు కావడం లేదని మాట్లాడిన వారు నా దగ్గరకు వచ్చి, సార్ కాస్తా ఇది చూడండని అన్నారు. ఇప్పుడే కదయ్యా నీ ఉపన్యాసం విన్నానని అన్నాను. ఏమో మాట్లాడుతుంటాము అది వేరే విషయం అన్నారు.

(సభలో నవ్వులు)

610 జీ.ఓ., అమలకు నేను చిత్తశుద్ధితో వున్నాను. ఇంకా ఏమైనా చేయవల్సినది వుంటే కూడా ఒక మెకానిజమ్ పెట్టుకొని చేయడానికి కూడా ఏమి అభ్యంతరం లేదు. ఎస్‌ఈ జడ్ ల గురించి చెప్పారు. 50 ఎకరాలు వక్ఫ్ బోర్డ్ వి అని చెప్పారు. 50 ఎకరాలు హౌసింగ్ బోర్డ్ వి అని కూడా చెప్పారు. దాని గురించి నేను ప్రత్యేకంగా విచారణ చేసి ఇది ఏ స్థితిలో వుంది తెలుసుకుంటాను. 50 ఎకరాలకు వచ్చే ప్రయోజనం వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ మీద వచ్చేది వాళ్లకు షేరింగ్ ఇవ్వడానికి అభ్యంతరం వుండ కూడదని అనుకుంటాను. దాన్ని కనుక్కుంటాననే మాట చెబుతున్నాను. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌ను నేషనల్ ప్రాజెక్ట్‌గా గుర్తించాలని ప్రయత్నం చేస్తున్నాం. ఈ శాసన సభలో మిత్రులు పొన్నాల లక్ష్మయ్య గారు ఒకటి, రెండుసార్లు చెప్పారు. దీని కోసం ప్రయత్నం చేస్తున్నాం. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులే కాదు. పోలవరం, చేవెళ్ల, దేవాదుల ఈ మూడు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులు కావాలని ప్రయత్నం చేస్తున్నాం. పోయిన సారి చెప్పారు, ఇప్పుడు చెప్పారు, ఎప్పుడు చెబుతున్నారంటే పని పూర్తి అయ్యే వరకు చెప్పాలి కదా? మన చేతులలో వుందా?

(సభలో నవ్వులు)

కేంద్ర ప్రభుత్వంతో ఇదివరలో వారు కూడా ప్రయత్నం చేశారు. మేము కూడా ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించాలని ప్రయత్నం చేస్తున్నాం. కేంద్రం చేయి పట్టుకుని ఆమోద ముద్ర వేయించడం నా వల్ల కాదు. గట్టిగా ప్రయత్నం చేస్తున్నాం. జాతీయ ప్రాజెక్టులుగా ఈ ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం

గుర్తిస్తుందని నమ్మకం మాకు వుంది. ఈ రాష్ట్రానికి మేలు చేయాలనే తలవంపుతో వారు వున్నారు. కాబట్టి చేస్తారని నేను ఆశ పడుతున్నాను. మైనింగ్‌కు సంబంధించి కూడా ఒక మాట అన్నారు. సర్, సబ్జెక్ట్ టూ కరెక్షన్ 2004వ సంవత్సరంలో వున్న మైనింగ్‌కు సంబంధించిన విధానమే రాష్ట్రంలో ఇప్పుడు అమలులో వుంది. మేము వచ్చి ఏమి మార్పు చేయలేదు. ఏమైనా వుంటే చెప్పండి ఫలానా అప్పుడు మార్పు చేశారని చెప్పండి. I will reply. భూముల కేటాయింపు అవి అన్ని కూడా వేరు. మైనింగ్ పాలసీలో మార్పు లేదు. అంతర్జాతీయంగా ఐరన్ ఓర్ ధరలకు ఒకసారిగా బూమ్ వచ్చి ఆకాశానికి పెరగడంతో ఈ సమస్య వచ్చింది. కానీ పాలసీలో మాత్రం ఏ మాత్రం మార్పు లేదనే మాట మనవి చేస్తున్నాను. మెట్రో రైలు గురించి కూడా ప్రస్తావన చేశారు. Drinking water to twin cities గురించి అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పారు. సార్, అవి అన్ని బడ్జెట్‌లో వున్నాయి. దీనిలో గవర్నర్స్ అడ్రస్‌కు, దానికి లింక్ చేయవద్దని, రెండింటికి కలుప వద్దని మీరే చెప్పారు. మెట్రో రైలుకు సంబంధించినంత వరకు 8 bidders fresh biddersను పిలుస్తే అవి అన్ని కూడా ఫైనలైజ్ అయ్యే స్టేజ్‌లో వున్నాయి. ప్రైస్ బిడ్స్ రావాలి. అవి వచ్చిన తర్వాత ఫైనలైజ్ అవుతుంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ గురించి కూడా మనవి చేశాను. ఇప్పుడు చౌకధర దుకాణాల సంఖ్యను పెంచమని అని అంటున్నారు. ఇది యూనిఫామ్‌గా రాష్ట్రమొత్తం మీద పెంచుతామని కాదు. ఎక్కడైతే కార్డుల సంఖ్య ఎక్కువ వుండి, ఆ కార్డులు చాలా దూరంగా వున్నటువంటి వాళ్లు రావల్సి వస్తారో అలాంటి వారిని దగ్గరకు తీసుకొని సాధ్యమైనంత వరకు ప్రాక్టికల్‌గా మరీ దూర ప్రయాణం చేయవల్సిన అవసరం లేకుండా వుండే దానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాట నేను మనవి చేస్తున్నాను. వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా వారు రాజీనామా చేశారంటూ, దాని సంబంధింత మంత్రి గారిని, వారిని కూడా కూర్చొమని నేను చెప్పాను. ఈ రోజు కూడా మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్ గారికి కూడా సూచన చేయడం జరిగింది. It will be attended to very shortly. ఆఖరిగా కిషన్ రెడ్డి గారు మాట్లాడారు. Fresh గా మైండ్‌లో ఎందుకుందంటే కిషన్ రెడ్డి గారు గట్టిగా మాట్లాడారు. చివరిగా మాట్లాడాడు. మరిచి పోద్దామని అన్నా మరుపు రాకుండా వుంది. కిషన్ రెడ్డి గారు మేము ఏదో మోసం చేశామని అన్నారు. న్యాయం కాదు కిషన్ రెడ్డి గారు. అందరూ ఏమని అన్నారంటే ఇద్దరు వుంటే ప్రక్కాయనతో రాజీనామా చేయించి ఆయనను మోసం చేశావు. నీవు మాత్రం చేసినట్లే చేసి ఆగావు అని నిన్ను అంటున్నారు. దీనిలో కాంగ్రెస్ మోసం చేసింది ఏమి లేదు. ఎన్‌డిఏ ప్రభుత్వం దేశాన్ని పరిపాలించినటువంటి రోజులలో మూడు రాష్ట్రాలు ఇచ్చారు. తెలంగాణ నాలుగవ రాష్ట్రం ఇవ్వకుండా ఎందుకు ఆగారు? ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని కాకినాడలో తీర్మానం చేశారు. ఏమి అయింది? ఎవరు మోసం చేశారు? కనుక మీరు మామూలుగా మాట్లాడాల్సింది మాట్లాడేది వేరు కాని, అంత తీవ్రంగా వద్దు. మామూలుగా ప్రస్తావన చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఏమి మాట్లాడాను, ఏమన్నాను సార్?

డా. కె. రోశయ్య: అధ్యక్షా, అనకపోతే I am sorry. నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. మీరు అన్నట్లుగా నేను విన్నాను. సభలో చాలా మంది విన్నారు. అందరిని బుకాయించ లేవు కదా? అధ్యక్షా, ఇంకా మిగిలిన విషయాలు ఏమైనా వుంటే తర్వాత బడ్జెట్ మీద కాని, ఇంకో సందర్భములో గాని చర్చించుకుందాం ఇక సెలవు.

MR.SPEAKER: There are 14 amendments to the Motion of Thanks to the Governor's Address and they are before the House. (అనుబంధము-2)

MR.SPEAKER: The question is:

That an address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this Fourth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 15-02-2010."

(PAUSE)

The motion was adopted and the address was presented.

MR.DY.SPEAKER: The House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

**(Then the House adjourned at 2.27 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 24th February, 2010)**